


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 1 సంచిక : 152 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : బాపట్ల శుక్రవారం 6 ఫిబ్రవరి 2026 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE 152 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : BAPATLA FRI 6 FEBRUARY 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Bapatla,Ongole,Visakhapatnam,Kakinada,Narasarao Peta, YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur




- శివయ్యకే శఠగోపం పెడుతున్న మున్సిపల్ కమీషనర్
- స్థానిక ఏమ్మెల్యే కు తెలియకుండానే అంత జరిగిందా...?
- ఏపీ డీప్యూటీ సి.ఎం. పవన్ కల్యాణ్ సనాతనం ముద్దు అంటారు.
- గూడెం లో సనాతన ధర్మానికే కంపుకొట్టిస్తున్న జనసేన ఏమ్మెల్యే
- కావాలనే అధికారులు హిందువులను రెచ్చగొడుతున్నారా..?
- శివాలయం పక్కనే టాయిలెట్స్?
- అభివృద్ధి పేరుతో హిందూ మనోభావాలపై దాడి!
- సులభ కాంప్లెక్స్‌లు ఉన్నా పింక్ టాయిలెట్స్ ఎందుకు?
- తాడేపల్లిగూడెంలో మున్సిపల్ అధికారుల కాసులు కక్కుర్తిపై ప్రజల ఆగ్రహం

వివరాలు 2లో..

తాడేపల్లిగూడెంలో శివాలయం సమీపంలో పబ్లిక్ టాయిలెట్స్ నిర్మాణానికి మున్సిపల్ అధికారులు చేసిన ప్రయత్నం ప్రజల్లో తీవ్ర అసంతృప్తిని రేకెత్తిస్తోంది. నిత్యం రద్దీగా ఉండే తాలుకా అఫీస్ పరిసర ప్రాంతంలో ప్రభుత్వ కార్యాలయాలు అన్ని ఇంచు మించూ ఇక్కడే ఉంటాయి... టౌన్ పోలీస్ స్టేషన్, ఎండీఓ ఆఫీస్, సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్, తహాసీల్ధార్ కార్యలయం, ట్రజరీ కార్యలయాలు ఉంటాయి. అన్నా క్యాంటిన్ వెనుక వైపు సులభ కాంప్లెక్స్ ఉంది. మరోక సులభ కాంప్లెక్స్ కూతవేటు దూరం కోర్టు ప్రక్కనే ఉంది. ఈ ప్రాంతంలో రెండు సులభ కాంప్లెక్స్‌లు అందుబాటులో ఉండగా, పవిత్ర శైవ క్షేత్రానికి అతి సమీపంలో మరో నిర్మాణం అవసరమా? అన్న ప్రశ్నకు ఇప్పటివరకు సమాధానం లేదు. శివరాత్రి వంటి మహా పర్వదినం సమీపిస్తున్న వేళ, వేలాది భక్తులు తరలివచ్చే శివాలయానికి ఇలాంటి నిర్మాణ ప్రతిపాదనలు రావడం హిందూ సమాజ మనోభావాలను పరిగణనలోకి తీసుకున్నారా? అనే సందేహాలను పెంచుతోంది. ఇది అభివృద్ధి ఆలోచన కంటే, పరిస్థితుల అంచనాలో లోపమా? అనే చర్చకు దారి తీసింది.ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పలు సందర్భాల్లో సనాతన ధర్మ పరిరక్షణపై స్పష్టమైన అభిప్రాయం వ్యక్తం చేశారు. అలాంటి రాజకీయ నేపథ్యం ఉన్న ప్రాంతంలో, స్థానిక జనసేన ఎమ్మెల్యేకు ముందుగా సమాచారం లేకుండా ఇలాంటి నిర్ణయాలు తీసుకున్నారా? లేక ప్రజాప్రతినిధులతో సంప్రదింపులే జరగలేదా? అన్నది స్పష్టత కావాల్సిన అంశం. ఇక్కడ అసలు సమస్య నిర్మాణం కాదని, స్థలం ఎంపిక, ప్రజల భావోద్వేగాలు, పరిశుభ్రత ప్రమాణాలు. ఇవన్నీ పక్కన పెట్టి ముందుకెళ్లడం వల్లే ఈ వివాదం ఉత్పన్నమైందని విశ్లేషకులు అంటున్నారు.

తాడేపల్లిగూడెం, పెన్ పవర్ ఫిబ్రవరి 05 :



## బొగ్గు గనిలో పేలుడు... 16 మంది మృత్యువాత

- మేఘాలయలోని బొగ్గు గనిలో భారీ పేలుడు
- ఘటనలో 16 మంది కార్మికులు మృతి
- మృతుల్లో ఎక్కువ మంది అసోం వాసులుగా అనుమానం
- ఘటనా స్థలంలో కొనసాగుతున్న సహాయక చర్యలు

పెన్ పవర్ డెస్క్:మేఘాలయలో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. తాష్టె ప్రాంతం లోని ఓ బొగ్గు గనిలో గురువారం పేలుడు సంభవించడంతో, 16 మంది కార్మికులు మరణించారు. ఈ దుర్ఘటనతో స్థానికంగా తీవ్ర విషాదం నెలకొంది. వార్తా సంస్థల కథనాల ప్రకారం, గని లోపల ఈ పేలుడు జరగడంతో కార్మికులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మృతులంతా అసోం రాష్ట్రానికి చెందిన వలస కార్మికులుగా అధికారులు అనుమానిస్తున్నారు. వీరిలో ఒకరిని కటిగొరా ప్రాంతానికి చెందిన వ్యక్తిగా గుర్తించారు. మిగతా వారి వివరాలు తెలియాల్సి ఉంది. ఈ దుర్ఘటన గురించి తెలియగానే మేఘాలయ పోలీసులు, సహాయక బృందాలు వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నాయి. గనిలోపల చిక్కుకున్న వారిని బయటకు తీసుకొచ్చేందుకు సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగిస్తున్నాయి. మేఘాలయలో తరచూ జరుగుతున్న చట్టవిరుద్ధమైన 'ర్యాట్-హోల్' మైనింగ్ వల్లే ఇలాంటి

- మిగతా 2లో...



## తిరుమల లడ్డూపై దుష్ప్రచారం చేస్తున్నారు

### ఢిల్లీలో వైసీపీ ఎంపీల మీడియా సమావేశం

- లడ్డూ నెయ్యిలో కొవ్వు ఆరోపణలు పూర్తిగా అవాస్తవమన్న వైసీపీ ఎంపీలు
- సీబీఐ, సిట్ నివేదికల్లో క్లీన్ చిట్ వచ్చిందని వెల్లడి
- సత్యశోధన పరీక్షకు సిద్ధమన్న టీటీడీ మాజీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి
- రాజకీయ లబ్ధి కోసమే కూటమి విషప్రచారం చేస్తోందని ఆరోపణ
- ప్రభుత్వ వైఫల్యాల నుంచి దృష్టి మళ్లించేందుకే ఈ కుట్రలన్న వైసీపీ


- మిగతా 2లో...

## వైసీపీ హయాంలో చేసిన పనులకు బిల్లులు మేమే చెల్లిస్తాం



వివరాలు 2లో..

- ప్రతి ఎకరాకు నీరందించడమే లక్ష్యమని స్పష్టం చేసిన సీఎం చంద్రబాబు
- సాగునీటి సంఘాలు చేపట్టే పనులకు జీఎస్టీ ఉండదని కీలక హామీ
- వైసీపీ ప్రభుత్వంలో పెండింగులో ఉన్న బిల్లులు కూడా చెల్లిస్తామని భరోసా
- పరుగెత్తే నీటిని నిలిపి భూగర్భ జలాలు పెంచాలని సంఘాలకు సూచన
- ప్రత్యామ్నాయ పంటలతో రైతుల ఆదాయం పెంచేలా చర్యలు తీసుకుంటామని వెల్లడి



### పాకిస్థాన్ సరిహద్దు సమీపంలో

## భారత్ 'వాయు' గర్జన

- పాకిస్థాన్ సరిహద్దు సమీపంలో వాయుసేన భారీ విన్యాసాలు
- ఫిబ్రవరి 27న జైసల్మేర్‌లో 'వాయు శక్తి 2026' పేరిట ప్రదర్శన
- 'ఆపరేషన్ సిందూర్' తరహాలో సాగనున్న ఎక్సర్‌సైజ్
- రఫేల్, సుఖోయ్, తేజస్, మిగ్-29 యుద్ధ విమానాలతో ప్రదర్శన
- తొలిసారిగా మిగ్-21 లేకుండా జరగనున్న వైమానిక విన్యాసాలు

వివరాలు 2లో..

## తిరుమల లడ్డూ వ్యవహారంలో సీబీఐ ఎక్కడా క్లీన్ చిట్ ఇవ్వలేదు



పెన్ పవర్ డెస్క్:దఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, గత వైసీపీ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది భక్తులు ఎంతో పవిత్రంగా భావించే తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీలో గత ప్రభుత్వ హయాంలో భారీ కుంభకోణం జరిగిందని ఆయన ఆరోపించారు.

- మిగతా 2లో...


### నిరసనల మధ్య... రాజ్యసభలో ప్రధాని మోదీ ప్రసంగం...

## విపక్షాల వాకౌట్

- రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై రాజ్యసభలో ప్రధాని ప్రసంగం
- మాజీ ఆర్మీ చీఫ్ నరవణే పుస్తకంపై చర్చకు పట్టుబట్టిన విపక్షాలు
- ప్రధాని మాట్లాడుతుండగా నినాదాలు.. సభ నుంచి వాకౌట్ చేసిన విపక్ష సభ్యులు
- వికసిత భారత్ లక్ష్యంగా దేశం ముందుకు సాగుతోందన్న ప్రధాని మోదీ
- భారత్‌తో వ్యాపారానికి ప్రపంచ దేశాలు ఆసక్తి చూపుతున్నాయని వ్యాఖ్య

పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో అధికార, విపక్షాల మధ్య ప్రతిష్ఠంభన కొనసాగుతోంది. గురువారం రాజ్యసభలో రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సమాధానం ఇస్తుండగా, విపక్ష సభ్యులు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు.

- మిగతా 2లో...





### వాణిజ్య ఒప్పందంపై త్వరలో

## ఉమ్మడి ప్రకటన

- రెండు దేశాల నుంచి వచ్చే వారంలో సంయుక్త ప్రకటన
- ఒప్పందానికి సంబంధించి ముసాయిదా తుది రూపు సిద్ధమవుతోందని వెల్లడి
- మార్చి నెల మధ్యలో సంతకాలు జరిగే అవకాశముందన్న పీయూష్ గోయల్

- మిగతా 2లో...

# ఎడిటర్ వ్యూ

## అహింసా వాది సరిహద్దు గాంధీ

మహాత్మా గాంధీజీ లాగే ఖాన్ అబ్దుల్ గఫర్ ఖాన్ అహింసా వాది. జాతిపిత గాంధీ అహింసా మార్గంలో అడుగులు వేసి బ్రిటీష్ పాలకుల గుండెల్లో రైళ్లు పరుగెత్తించిన స్వాతంత్ర్య సమరయోధుడు. అందుకే అయన సరిహద్దు గాంధీగా పేరెన్నిక గన్నాడు. ఖాన్ అబ్దుల్ గఫర్ ఖాన్.... ఈ పేరును ఈ తరానికి చెందిన చాలా మంది విని ఉండక పోవచ్చు. కాని సరిహద్దు గాంధీ అంటే కొంత మందికి అయినా గుర్తుకు రావచ్చు. పాకిస్థాన్‌లోని పంఖ్తూన్ రాష్ట్రంలో ఒక పఠాన్‌గా జన్మించాడు. "ఆయుధం పట్టుకొని యుద్ధం చేసే పఠాన్ కన్నా అహింసా మార్గమే ఆయుధంగా ధరించిన పఠాన్ ప్రమాద కరమైన వ్యక్తి" అని బ్రిటీష్ పాలకులతో అనిపించుకున్న గొప్ప ధీరుడు. "నేను ఎట్టి పరిస్థితుల్లో అహింసా మార్గాన్ని వీడను. పగ, ప్రతీకారం జోలికి వెళ్లను. నన్ను అణచివేసిన, హింసించిన వ్యక్తులను కూడా క్షమిస్తాను" అన్న ప్రతిజ్ఞతో 'కుదాయ్ కిద్మత్ గర్' పేరిట భారత స్వాతంత్ర్య పోరాటానికి స్వచ్ఛంద సంస్థను ఏర్పాటు చేసిన శాంతి కాముకుడు సరిహద్దు గాంధీ. "బాద్షా ఖాన్" గా కూడా సరిహద్దు గాంధీ పేరుగాంచాడు. స్వాతంత్ర్య సమర యోధుడు, గాంధేయవాది. భారతరత్న పురస్కారాన్ని పొందిన తొలి భారతీయేతరుడు. "ఎర్రచొక్కాల ఉద్యమం" ప్రారంభించిన ప్రముఖుడు. ఆయన అనుచరులను "ఖుదాయీ ఖిద్మత్‌గార్" (భగవత్సేవకులు) అని పిలిచేవారు. అయన పష్తో లేదా పక్తూనిస్తాన్ కు చెందిన రాజకీయ, ధార్మిక నాయకుడు. అబ్దుల్ గఫర్ ఖాన్ భారత దేశంలో బ్రిటిష్ ఆక్రమణకు వ్యతిరేకంగా పోరాడిన స్వాతంత్ర్య యోధుడు. 'బచా ఖాన్' గా ప్రసిద్ది చెందిన అయన మహాత్మా గాంధీకి చాలా సన్నిహితుడు, మిత్రుడు, ఆయన భారత దేశంలో సరిహద్దు గాంధీగా, పాకిస్తాన్లో బచా ఖాన్ గా సుపరిచితులు. జనవరి 30, 1948 న మహాత్మా గాంధీ హత్యకు 40 సంవత్సరాల తరువాత జనవరి 20, 1988 న మరణించాడు. ఇస్లాం యొక్క గొప్ప అహింసా సైనికుడు. వేలాది అహింసా పఠాన్‌ల విధేయతను పొందిన గొప్ప జాతీయవాద నాయకుడు. అబ్దుల్ గఫర్ ఖాన్ 1890 ఫిబ్రవరి 6 న నాటి అవిభక్త భారత దేశంలోని, నేటి పాకిస్తాన్లో ఉన్న వాయువ్య సరిహద్దు నగరమైన ఉత్మాన్జైలో జన్మించాడు. 1910 లో, 20 సంవత్సరాల వయస్సులో, బెచే ఉత్మాన్జై లోని ఒక మసీదులో ఒక పాఠశాలను స్థాపించాడు. 1921 లో 'అంజుమాన్-ఇ ఇస్లా-ఇ ఆఫ్ఘనియా' (ఆఫ్ఘన్ రిఫార్మ్ సొసైటీ), అలాగే 1927 లో యువత ఉద్యమమైన 'పాక్తున్ జిర్గా' స్థాపించాడు. మే 1928 లో, బచా ఖాన్ తీర్థయాత్ర నుండి మక్కాకు తిరిగి వచ్చిన తరువాత, పాష్తో భాషలో నెలవారీ రాజకీయ పత్రిక 'పాక్తున్' (పాష్తున్) ను స్థాపించాడు. భారత స్వాతంత్ర్యం కోసం ఖాన్, ఐక్య, లౌకిక, స్వతంత్ర దేశం లక్ష్యాన్ని సాధించగల ఏకైక స్థిరమైన మార్గం... గాంధీ 'సత్యాగ్రహం' సూత్రాలను గట్టిగా అవలంబించడం ద్వారా మాత్రమే, అని నిర్ధారణకు వచ్చాడు. భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమం ఊపందుకుంది. ఆయన 1920 లలో 'ఖుదై ఖిద్మత్గర్' (దేవుని సేవకులు) ను స్థాపించాడు. 1928 లో ఖాన్ మొట్టమొదటి సారిగా మహాత్మా గాంధీని కలుసు కున్నాడు. భారత కాంగ్రెస్ పార్టీతో సంబంధం కలిగి ఉన్నాడు. అతి త్వరలో ఆయన గాంధీకి అత్యంత సన్నిహితుడు అయ్యాడు. స్వతంత్ర, అవిభక్త, లౌకిక... హిందువులు, ముస్లింలు కలిసి శాంతితో జీవించే భారతదేశం గురించి కలలు కన్నాడు. 1931 లో కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి వరించినా, "నేను ఒక సాధారణ సైనికుడిని, ఖుదై ఖిద్మత్గర్... అల్లా సేవకునిగా మాత్రమే నేను సేవ చేయాలను కుంటున్నాను" అని చెప్పి సున్నితంగా తిరస్కరించాడు. అయన చాలాకాలం కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ కమిటీలో సభ్యుడిగా మాత్రం ఉన్నాడు. భారత భూభాగంలో బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా మహాత్మా గాంధీ పోరాడు తుండగా, అప్పటి వాయువ్య సరిహద్దు ప్రావిన్స్ అని పిలువబడే ఇప్పుడు ఆఫ్ఘనిస్తాన్లో భాగమైన ఆ దేశంలోని వాయువ్య ప్రాంతంలో లక్ష మందిని తుపాకులు వాడడానికి, బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా అహింసాత్మకంగా పోరాడడానికి ప్రతిజ్ఞ చేయడానికి ఒప్పించాడు. ఆ సైన్యాన్ని అల్లాహ్ సేవకులు ఖుదై ఖిద్మత్గర్ అని పిలిచాడు. లక్ష మంది ముస్లింలు అయన "ఖుదై ఖిద్మత్గర్" లేదా "అల్లాహ్ యొక్క సేవకులు" ఉద్యమంలో చేరారు. మహాత్మా గాంధీ తత్వాన్ని అనుసరించాల్సిన అవసరాన్ని ఖాన్ వారికి వివరించి ఒప్పించాడు. బ్రిటీష్ పాలన ముగిసిన తరువాత భారత దేశాన్ని విభజించ కూడదని డిమాండ్ చేయడం ద్వారా, ఖాన్ ముస్లింలలో చాలా మందికి శత్రువుగా మారాడు. తన ప్రజల హక్కుల కోసం నిరంతరం ఆయుధాలు ఎత్తకుండా కష్టపడ్డాడు. గాంధీ మాదిరిగానే, గఫర్ ఖాన్ తన ప్రజల అభ్యున్నతి స్వాతంత్ర్య సాధన ద్వారానే సాధ్య మని నిజాయితీగా నమ్మాడు. ఖాన్ ప్రావిన్స్ లో పాఠశాలలను తెరిచాడు. మహిళలను సమాజ ప్రధాన స్రవంతిలోకి తీసుకు రావడానికి కృషి చేశాడు. తన అహింసా సైనికులను రోజుకు కనీసం రెండు గంటల సామాజిక పని చేయమని ప్రోత్సహించాడు. భారత విభజనకు తీవ్రంగా వ్యతిరేకించిన ఆయన భారత రాజకీయ నాయకులతో కలసి స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్నాడు. భారతదేశ రాజకీయ నాయకులతో మరీ ముఖ్యంగా గాంధీ నెహ్రూ, కాంగ్రెస్ పార్టీతో కలసి పోరాటం సలిపాడు. సరిహద్దు ప్రాంతపు ముస్లిం లీడర్లు, ఆయన ముస్లింల ద్రోహి అని 1946 లో హత్యా ప్రయత్నం చేసారు. మొదటి నుంచి దేశ విభజనను వ్యతిరేకిస్తూ వచ్చిన ఖాన్ చివరకు నిర్ణయాన్ని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీకే వదిలేశాడు. ఆ సమావేశం అత్యధిక మెజారిటీతో దేశ విభజన తీర్మానాన్ని ఆమోదించింది. ఆ సమావేశంలో గఫర్ ఖాన్‌తో పాటు మహాత్మాగాంధీ, రామ్ మనోహర్ లోహియా, జయప్రకాష్ నారాయణ్‌లు పాల్గొనలేదు.

'మీకు అండగా నిలబడ్డాం. మీతో పాటు పఠాన్లు దేశ స్వాతంత్ర్యం కోసం ఎన్నో త్యాగాలు చేశారు. సరిహద్దు ప్రాంత వాసులకు ద్వేషిగా మారాడు. దేశ విభజన ఆగలేదు. అబ్దుల్ గఫార్ ఖాన్ పరిస్థితి అగమ్యగోచరమయ్యింది. బాద్షా ఖాన్, అనుయాయులు, భారత పాకిస్తాన్ నాయకులు తీవ్రంగా ద్రోహం చేశారని భావించారు. కాంగ్రెస్ పార్టీని, భారత రాజకీయ నాయకులను ఉద్దేశించి బాద్షాహ్ ఖాన్ అన్న ఆఖరి మాటలు, "మీరు మమ్మల్ని తోడేళ్ళ ముందు విసిరేసారు". అల్లర్లు, హింసతో ఏమీ సాధించలేమని, శాంతి, సౌభ్రాతృత్వాలతో సంపాదించింది శాశ్వతంగా మిగిలి పోతుందని పిలుపు నిచ్చాడు. ఇటు బ్రిటీష్ ఇండియాలో, అటు పాకిస్థాన్‌లో 27 ఏళ్లపాటు జైలు జీవితాన్ని అనుభవించిన సరిహద్దు గాంధీ అఫ్గానిస్థాన్‌లోని కాబూల్ నగరానికి వెళ్లి ప్రవాస జీవితం గడిపాడు. 1969లో మహాత్మాగాంధీ శతజయంతి ఉత్సవాల సందర్భంగా గఫర్ ఖాన్ భారత్‌కు వచ్చాడు. ఆయనకు ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఢిల్లీకి వచ్చి అంతర్జాతీయ అవగాహన కింద ఇచ్చే 'జవహర్ లాల్ నెహ్రూ అవార్డు' అందుకున్నాడు. పార్లమెంట్ సంయుక్త సమావేశంలో మాట్లాడుతూ 'మీరు బుద్ధుడిని మరచి పోయినట్లు గానే గాంధీని మరచి పోతున్నారు' అంటూ ఆవేదన వ్యక్తం చేశాడు. తుది శ్వాస విడిచేంత వరకు నమ్ముకున్న సిద్ధాంతానికే కట్టుబడి జీవించిన గఫర్ ఖాన్ పాకిస్థాన్‌లోని పెషావర్‌లో 1988, జనవరి 20వ తేదీన ఆయన మరణించారు.

## తిరుమల లడ్డూ వ్యవహారంలో సీబీఐ ఎక్కడా క్లీన్ చిట్ ఇవ్వలేదు

- మొదటి పేజి తరువాయి

ఈ వ్యవహారం సుప్రీంకోర్టు వరకు వెళ్లినా, ఇందులో సీబీఐ ఎక్కడా క్లీన్ చిట్ ఇవ్వలేదని ఆయన గుర్తుచేశారు. ఈ వ్యవహారంలో దోషులను ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టబోమని, భగవంతుడి ముందు వారు మోకరిల్లే వరకు తమ యుద్ధం ఆగదని హెచ్చరించారు. నెయ్యి పేరుతో పామాయిల్, ప్రమాదకరమైన రసాయనాలు వాడి భక్తుల మనోభావాలను, ఆరోగ్యాన్ని దెబ్బతీశారని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఈ వ్యవహారంపై మాట్లాడేటప్పుడు తాము అన్ని పరిణామాలను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామని, ఈ అంశాన్ని ప్రజల దృష్టికి తీసుకురావడం తన బాధ్యత అని స్పష్టం చేశారు. ఇవాళ ఉండవల్లిలో కూటమి నేతల సమావేశం అనంతరం నిర్వహించిన ప్రెస్ మీట్ లో పవన్ మాట్లాడారు. పవన్ కల్యాణ్ తన ఆరోపణలకు సంబంధించిన గణాంకాలను కూడా మీడియా ముందుంచారు. "తిరుమల తిరుపతి దేవస్థానానికి (టీటీడీ) ఓ నిర్దిష్ట కంపెనీ 59.70 లక్షల కిలోల నెయ్యి సరఫరా చేసినట్లు అధికారికంగా లెక్కలు చూపింది. కానీ, మా వద్ద ఉన్న ఆధారాల ప్రకారం, అదే కంపెనీ 58 లక్షల కిలోలకు పైగా పామాయిల్, దానికి సంబంధించిన ప్లాంట్ బేస్డ్ ఉత్పత్తులను కొనుగోలు చేసింది. అంతేకాకుండా, సుమారు 1.70 లక్షల నుంచి 2 లక్షల కిలోల వరకు రసాయనాలను కూడా కొనుగోలు చేసినట్లు ఆన్ రికార్డ్ ఆధారాలున్నాయి. నెయ్యి సరఫరా చేస్తున్నామని చెప్పి, పామాయిల్, రసాయనాలు కొనుగోలు చేయడం వెనుక ఉన్న మతలబు ఏంటి? ఇది కల్తీ నెయ్యి కాదు, కల్తీ వనస్పతి, కల్తీ పామాయిల్" అని పవన్ వివరించారు. ఈ కుంభకోణం కేవలం తిరుమలతోనే ఆగిపోలేదని, అయోధ్య రామమందిర ప్రాణప్రతిష్ఠ మహోత్సవానికి కూడా ఇక్కడి నుంచి పంపిన లక్ష లడ్డూలు సైతం ఈ కల్తీ నెయ్యితో తయారు చేసినవేనని పవన్ ఆరోపించారు. దేశమంతా ఎంతో పవిత్రంగా జరుపుకున్న కార్యక్రమానికి సైతం కల్తీ లడ్డూలు పంపి హిందువుల మనోభావాలను తీవ్రంగా గాయపరిచారని ఆయన మండిపడ్డారు. గత ప్రభుత్వానికి దేవుడిపై, హిందూ సంప్రదాయాలపై పగ ఉందని, అందుకే ఇలాంటి చర్యలకు పాల్పడ్డారని పవన్ తీవ్రస్థాయిలో విమర్శించారు. "వీరికి ఏడుకొండల స్వామిపై ఎందుకో పగ. ఏడు కొండలు ఎందుకు, రెండు చాలు అన్న చరిత్ర వీరిది. వీరు వ్యక్తులపై, ప్రత్యర్థులపై కాదు, ఏకంగా భగవంతుడిపైనే పగబట్టారు. ఈ కుట్ర వెనుక ఉన్న వారి వారసత్వం, వారి పరంపర ఎలాంటిదో ప్రజలు గమనించాలి. అందుకే ఈ అంశాన్ని సరిదిద్ది, వాస్తవాలను బయటపెట్టాల్సిన అవసరం ఉంది" అని పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన ఈ అక్రమాలపై పూర్తిస్థాయిలో దృష్టి సారించి, బాధ్యులపై చర్యలు తీసుకుంటామని ఆయన పరోక్షంగా హెచ్చరించారు. "గత ఐదేళ్లలో, అంటే 2019 నుంచి 2024 వరకు, రాష్ట్రంలో వైసీపీ పాలనలో హిందూ ధర్మానికి, దేవాలయాలకు తీరని అపచారాలు జరిగాయి. ఇవి చాలా సున్నితమైన అంశాలు. మత విశ్వాసాలతో ముడిపడి ఉన్న విషయాలపై ఆనాటి ప్రభుత్వ పెద్దలు చూపిన నిర్లక్ష్యం, వారి బాధ్యతారాహిత్యం ప్రజల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీశాయి. ఉదాహరణకు, రామతీర్థంలో సాక్షాత్తూ శ్రీరామచంద్రమూర్తి విగ్రహ శిరచ్ఛేదనం జరిగితే, దాన్ని ఎవరో ఆకతాయి చేసిన పనిగా తేల్చేశారు. పిఠాపురంలో దేవతా విగ్రహాలకు అశుద్ధం పూస్తే, దానిని ఎవరో పిచ్చోడి చర్యగా చిత్రీకరించి చేతులు దులుపుకున్నారు. విజయవాడ కనకదుర్గమ్మ వారి ఆలయంలో వెండి సింహాలు మాయమైతే, 'అవి పోతే ఇంకొకటి కొంటాం, వాటితో ఏమైనా మేడలు, మిద్దెలు కడతామా?' అని అప్పటి మంత్రులు ఎంత నిర్లక్ష్యంగా మాట్లాడారో ప్రజలు మర్చిపోలేదు. ఇక అంతర్వేదిలో పవిత్రమైన రథం కాలిపోతే, దాన్ని మతిస్థిమితం లేని వ్యక్తి చేసిన పనిగా తేల్చేసి కేసును పక్కన పెట్టేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఇలాంటి సంఘటనలు ఎన్నో జరిగినా, ఆనాటి ప్రభుత్వంలో ఒక్కరు కూడా బాధ్యతగా మాట్లాడటం గానీ, కఠిన చర్యలు తీసుకోవడం గానీ చేయలేదు. మేం అధికారంలోకి వచ్చిన తర్వాత, ఇలాంటి పాత విషయాలపై ఆరోపణలు, విమర్శలు చేసి రాజకీయ లబ్ధి పొందాల్సిన అవసరం మాకేముంటుంది? మా దగ్గర స్పష్టమైన ఆధారాలు ఉన్నాయి కాబట్టే ఈ విషయాలను ప్రస్తావిస్తున్నాం. జరిగిన వాస్తవాలు మాకు తెలిసి కూడా ప్రజలకు చెప్పకపోతే, భవిష్యత్తులో వారే మమ్మల్ని నిలదీస్తారు, 'మీకు తెలిసినా ఎందుకు మౌనంగా ఉన్నారు?' అని అడుగుతారు. అందుకే బయటకు వచ్చి మాట్లాడుతున్నాం.

గత ఐదేళ్లలో హైందవ సంస్కృతి, మన ధర్మంపై వైసీపీ ప్రభుత్వం తరచుగా దాడులకు, అపవిత్ర కార్యాలకు తెగబడింది. అందుకే దీనిపై మాట్లాడాల్సిన, ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. కనీసం జరిగిన తప్పులకు క్షమాపణ చెప్పాల్సింది పోయి, ఎదురు మాపైనే విమర్శలు చేస్తున్నారు. ఒకటే విషయాన్ని స్పష్టంగా చెప్తున్నాను... భగవంతుడి మీద పగ పెట్టుకున్నవాడు ఎవడైనా సరే సర్వనాశనం అయిపోతాడు. చరిత్రలో అలా బతికి బట్ట కట్టిన దాఖలాలు కూడా లేవు. ఈ విషయాన్ని అందరూ గుర్తుపెట్టుకోవాలి" అని పవన్ తీవ్ర హెచ్చరికలు చేశారు.

# శివ శివ... ఏంత అపచారం..!

- మొదటి పేజి తరువాయి

తాడేపల్లిగూడెం పట్టణంలో మున్సిపల్ అధికారుల తాజా నిర్ణయం ప్రజా ఆగ్రహానికి దారి తీస్తోంది. పట్టణంలోని అత్యంత కీలకమైన తాలూకా ఆఫీస్ సెంటర్ ప్రాంతంలో రెవెన్యూ కార్యాలయం, పోలీస్ స్టేషన్, ఎండిఓ కార్యాలయం, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వంటి ప్రభుత్వ కార్యాలయాలు ఉన్న చోట... ఇప్పటికే రెండు సులభ కాంప్లెక్స్‌లు ప్రజలకు సేవలందిస్తున్నాయి. అయినా సరే, అదే ప్రాంతంలో మళ్లీ పింక్ టాయిలెట్స్ నిర్మాణానికి మున్సిపల్ అధికారులు సన్నాహాలు చేయడం వెనుక అసలు ఉద్దేశ్యం ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.



**పవిత్ర శివాలయానికి అవమానమా?**

ఈ ప్రతిపాదిత నిర్మాణ స్థలం ఒక వైపు శివాలయం, మరో వైపు అన్న క్యాంటీన్ మధ్యలో ఉండటం వివాదాన్ని మరింత తీవ్రతరం చేసింది. ముఖ్యంగా త్వరలో మహా శివరాత్రి పర్వదినం రానుండటంతో వేలాది భక్తులు శివాలయానికి తరలివచ్చే పరిస్థితి ఉంది. అలాంటి పవిత్రమైన శైవ క్షేత్రానికి అతి సమీపంలో టాయిలెట్స్ నిర్మించడం హిందువుల మనోభావాలను నేరుగా దెబ్బతీసే చర్యగా భక్తులు, స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. "ఇది అభివృద్ధి కాదు... ఇది హిందూ ధర్మంపై అవమానం" అని వారు మండిపడుతున్నారు.

**అన్న క్యాంటీన్ పక్కనే మరుగుదొడ్లా...?**

ఇంకో వైపు, రోజుకు మూడు పూటలు వందలాది మంది పేదలు, కూలీలు అన్న క్యాంటీన్‌లో ఆహారం పొందుతున్నారు. అలాంటి ఆహార కేంద్రానికి అతి దగ్గరలో పబ్లిక్ టాయిలెట్స్ నిర్మిస్తే పరిశుభ్రత, ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం స్పష్టంగా కనిపిస్తోందని ప్రజలు హెచ్చరిస్తున్నారు.

**అవసరమా? లేక కాసుల కక్కుర్తియా? :**

ఇప్పటికే రెండు సులభ కాంప్లెక్స్‌లు అందుబాటులో ఉన్న ప్రాంతంలో మళ్లీ మూడోసారి టాయిలెట్స్ నిర్మించాలన్న ఆలోచన వెనుక ప్రజా అవసరం కంటే అధికారుల కాసుల కక్కుర్తే ప్రధాన కారణంగా కనిపిస్తుందని..? పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వ నిధుల వినియోగంలో పారదర్శకత లేకుండా, ప్రజల అభిప్రాయాన్ని పట్టించుకోకుండా తీసుకుంటున్న ఈ తరహా నిర్ణయాలు ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ క్రమంలో ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేస్తూ చేపట్టిన నిర్మాణం వెంటనే ఆపివేయాలని స్థానికులు, భక్తులు డిమాండ్ చేస్తున్నారు.

**స్థానికుల డిమాండ్ ఇదే...:**

ఈ మొత్తం వ్యవహారం హిందూ మనోభావాలకు తీవ్ర భంగం కలిగించేలా ఉందని, వెంటనే ఈ పింక్ టాయిలెట్స్ నిర్మాణాన్ని నిలిపివేసి, ప్రత్యామ్నాయ ప్రాంతాన్ని పరిశీలించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అలాగే ఈ వివాదాస్పద నిర్ణయంపై మున్సిపల్ కమిషనర్ తక్షణమే స్పందించి ప్రజలకు స్పష్టమైన వివరణ ఇవ్వాలని డిమాండ్ బలంగా వినిపిస్తోంది.

శివాలయం సమీపంలో టాయిలెట్స్ ప్రతిపాదనపై అభ్యంతరాలు తాడేపల్లిగూడెం తాలూకా ఆఫీస్ సెంటర్ పరిధిలో శివాలయం సమీపంలో పింక్ టాయిలెట్స్ నిర్మాణానికి మున్సిపల్ అధికారులు చేసిన ప్రతిపాదనపై భక్తులు, స్థానికులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే రెండు సులభ కాంప్లెక్స్‌లు అందుబాటులో ఉన్నప్పటికీ, మరో నిర్మాణం అవసరమా? అని ప్రశ్నిస్తున్నారు. ప్రత్యేకంగా మహా శివరాత్రి సమీపిస్తున్న నేపథ్యంలో, పవిత్ర ఆలయానికి అతి దగ్గరలో ఈ ప్రతిపాదన రావడం హిందూ భక్తుల భావోద్వేగాలను ప్రభావితం చేస్తోందని వారు పేర్కొంటున్నారు. అలాగే అన్న క్యాంటీన్ సమీపంలో ఉండడం వల్ల పరిశుభ్రత, ఆరోగ్యపరమైన అంశాలపై కూడా ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఈ నిర్ణయం తీసుకునే ముందు ప్రజాప్రతినిధులతో సంప్రదింపులు జరిగాయా? అనే అంశంపై స్పష్టత లేదని స్థానికులు అంటున్నారు. ప్రజాభిప్రాయాన్ని పరిగణనలోకి తీసుకొని ప్రత్యామ్నాయ ప్రాంతాన్ని పరిశీలించాలని వారు మున్సిపాలిటీని కోరుతున్నారు.

**కొసమెరుపు ఏంటంటే...అభివృద్ధి పేరుతో ధర్మాన్ని, ఆరోగ్యాన్ని, ప్రజాభిప్రాయాన్ని తాకట్టు పెట్టే నిర్ణయాలు తాడేపల్లిగూడెంలో కొనసాగుతాయా? లేదా నేనే రాజు నేనే మంత్రి అన్నట్టుగామున్సిపల్ కమీషనర్ ఉంటుందా..? లేదా ప్రజా ఆగ్రహానికి గురి అవుతారా అన్నది వేచి చూడాల్సిందే...**

# వైసీపీ హయాంలో చేసిన పనులకు బిల్లులు మేమే చెల్లిస్తాం

రాష్ట్రంలోని ప్రతి ఎకరాకు సాగునీరు అందించే బాధ్యతను నీటి వినియోగదారుల సంఘాలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. సాగునీటి సంఘాలు చేపట్టే పనులకు జీఎస్టీ లేకుండా చూస్తామని, గత వైసీపీ ప్రభుత్వ హయాంలో చేసిన పనులకు సైతం బిల్లులు చెల్లించే బాధ్యత తమదేనని ఆయన కీలక హామీ ఇచ్చారు. గురువారం అమరావతిలో నీటి వినియోగదారుల సంఘాల అధ్యక్షులు, ప్రతినిధులతో నిర్వహించిన ముఖాముఖి సమావేశంలో సీఎం మాట్లాడారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, "నీటి భద్రత అందరికీ అవసరం కానీ, దాని సంరక్షణపై చాలా మందికి శ్రద్ధ లేదు. పరుగెత్తే నీటిని నిలపాలి, నడిచే నీటిని జలాశయంగా మార్చాలి. అప్పుడే భూగర్భ జలాల మట్టం పెరుగుతుంది" అని సూచించారు. రాష్ట్రంలో ఉన్న 40 జీవనదుల నీటిని సమర్థవంతంగా వినియోగించుకుంటే కరవు అనే మాటే వినిపించదని ఆయన స్పష్టం చేశారు. ఒకప్పుడు రైతు ఆత్మహత్యలకు కేంద్రంగా ఉన్న రాష్ట్రాన్ని, ఇప్పుడు రైతులకు అనుకూలమైన రాష్ట్రంగా మారుస్తున్నామని తెలిపారు. సాగునీటి సంఘాలకు నామినేషన్ పద్ధతిలో పనులు అప్పగిస్తున్నందున, చివరి ఆయకట్టు వరకు నీరు చేరేలా చూడాల్సిన బాధ్యత వాటిపైనే ఉందని సీఎం దిశానిర్దేశం చేశారు. నీటి పన్నులు వసూలు చేసుకుని, ఆ నిధులతో కాలువల నిర్వహణను సమర్థవంతంగా చేపట్టవచ్చని సూచించారు. రాష్ట్రంలో 6,700 నీటి వినియోగదారుల సంఘాలు, 58 డిస్ట్రిబ్యూటరీ కమిటీలు, ప్రాజెక్టు కమిటీలకు ఎన్నికలు నిర్వహించిన విషయాన్ని గుర్తు చేశారు. ఖరీఫ్, రబీ సీజన్లకు సరైన సమయంలో నీరందేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. వరితో పాటు ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులు దృష్టి సారించడం ద్వారా వారి ఆదాయాన్ని పెంచేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చారు. ప్రకృతి సేద్యానికి ప్రాధాన్యత ఇస్తూ, భూగర్భ జలాల పెంపు, కాలువలు, ప్రాజెక్టుల నిర్వహణలో సంఘాలు చురుకైన పాత్ర పోషించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

### నిరసనల మధ్య... రాజ్యసభలో ప్రధాని మోదీ ప్రసంగం...

# విపక్షాల వాకౌట్

పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ సభా కార్యకలాపాలకు అడ్డంకి కలిగించి, చివరకు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నేతృత్వంలో సభ నుంచి వాకౌట్ చేశారు. మాజీ సైన్యాధిపతి జనరల్ ఎం.ఎం. నరవణే తన ఆత్మకథలో రాసిన కొన్ని కీలక అంశాలపై లోక్‌సభలో చర్చకు అనుమతించకపోవడమే ఈ గందరగోళానికి ప్రధాన కారణం. 2020లో చైనాతో సరిహద్దు ఘర్షణల సమయంలో రాజకీయ నాయకత్వం నుంచి స్పష్టమైన ఆదేశాలు అందలేదని నరవణే పేర్కొన్నారని, ఆ భాగాలను చదివి వినిపించేందుకు లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీకి అవకాశం ఇవ్వలేదని విపక్షాలు ఆరోపిస్తున్నాయి. ఇదే అంశంపై గత మూడు రోజులుగా లోక్‌సభ దద్దరిల్లుతోంది. బుధవారం లోక్‌సభలో మహిళా ఎంపీలు ప్లకార్డులతో నిరసన తెలపడంతో సభ వాయిదా పడి, ప్రధాని ప్రసంగం నిలిచిపోయింది.

ఇవాళ రాజ్యసభలోనూ విపక్షాలు భగ్గుమన్నాయి. రాజ్యసభలో విపక్షాల నినాదాలు, అల్లరి మధ్యే ప్రధాని తన ప్రసంగాన్ని కొనసాగించారు. 'వికసిత భారత్' నిర్మాణంలో దేశం సరైన దిశలో వేగంగా పయనిస్తోందని అన్నారు. "గత కొన్ని సంవత్సరాలు దేశ వేగవంతమైన అభివృద్ధికి సాక్ష్యంగా నిలిచాయి. ప్రతి రంగంలోనూ ఇది మార్పుల యుగం" అని పేర్కొన్నారు. ప్రపంచంలోని అభివృద్ధి చెందిన దేశాలు వృద్ధాప్యంలోకి వెళుతుంటే, యువశక్తితో ఉరకలేస్తున్న భారత్ ప్రపంచానికి కొత్త ఆశను అందిస్తోందని వ్యాఖ్యానించారు. ఒకప్పుడు 11వ స్థానంలో ఉన్న భారత ఆర్థిక వ్యవస్థ, ఇప్పుడు ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించే దిశగా సాగుతోందని ధీమా వ్యక్తం చేశారు.

అంతర్జాతీయంగా భారత్ ప్రతిష్ఠ పెరిగిందని, ఇటీవలే 9 కీలక వాణిజ్య ఒప్పందాలు కుదిరాయని ప్రధాని తెలిపారు. ముఖ్యంగా యూరోపియన్ యూనియన్‌తో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని 'మదర్ ఆఫ్ ఆల్ డీల్స్'గా అభివర్ణించారు. గత కొన్నేళ్లుగా చేపట్టిన సంస్కరణల కారణంగా ప్రపంచ దేశాలు ఇప్పుడు భారత్‌తో వ్యాపారం చేయడానికి ఎంతో ఆసక్తిగా ఉన్నాయని స్పష్టం చేశారు. ప్రధాని మాట్లాడుతున్నంత సేపు విపక్ష సభ్యులు 'విపక్ష నేతను మాట్లాడనివ్వండి', 'నియంతృత్వం నశించాలి' వంటి నినాదాలతో హోరెత్తించారు. ఈ క్రమంలో ప్రధాని మోదీ, విపక్ష నేత మల్లికార్జున ఖర్గేపై సరదాగా వ్యాఖ్యలు చేశారు. "ఖర్గే జీ వయసు, సీనియారిటీని దృష్టిలో ఉంచుకుని ఆయన కూర్చునే నినాదాలు చేసేందుకు అనుమతి ఇవ్వాలి" అని ప్యానెల్ స్పీకర్‌ను కోరుతున్నట్లు చమత్కరించారు. ఈ క్రమంలో విపక్షాలు సభ నుంచి నిష్క్రమించాయి. పార్లమెంటరీ సంప్రదాయాలను ప్రభుత్వం కాలరాస్తోందని విపక్షాలు ఆరోపిస్తుండగా, అభివృద్ధి అజెండానే తమకు ముఖ్యమని ప్రభుత్వం స్పష్టం చేస్తోంది.

## బొగ్గు గనిలో పేలుడు... 16 మంది మృత్యువాత

- మొదటి పేజి తరువాయి

ప్రమాదాలు పునరావృతం అవుతున్నాయని ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఈ ఘటనపై పూర్తిస్థాయి దర్యాప్తు ప్రారంభమైంది. ప్రమాదానికి గల కచ్చితమైన కారణాలపై అధికారులు పూర్తి వివరాలు వెల్లడించాల్సి ఉంది.

## వాణిజ్య ఒప్పందంపై త్వరలో ఉమ్మడి ప్రకటన

భారత్, అమెరికా మధ్య జరిగిన వాణిజ్య ఒప్పందంపై త్వరలో ఉమ్మడి ప్రకటన ఉంటుందని కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ తెలిపారు. రెండు దేశాల మధ్య జరిగిన అతిపెద్ద ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంలో ఇది మొదటి అంకమని ఆయన అన్నారు. రెండు దేశాల నుంచి వచ్చే వారంలో సంయుక్త ప్రకటన వెలువడుతుందని కేంద్ర మంత్రి వెల్లడించారు. ఒప్పందానికి సంబంధించి ముసాయిదా తుది రూపు సిద్ధమవుతోందని పీయూష్ గోయల్ అన్నారు. ఈ ఒప్పందానికి సంబంధించి మార్చి నెల మధ్యలో సంతకాలు జరిగే అవకాశముందని వెల్లడించారు. ఉమ్మడి ప్రకటన వెలువడిన అనంతరం, భారతదేశంపై సుంకాలను 18 శాతానికి తగ్గిస్తూ అమెరికా ఒక కార్యనిర్వాహక ఉత్తర్వును విడుదల చేస్తుంది.

మూడు రోజుల క్రితం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో ప్రధాని మోదీ ఫోన్‌లో మాట్లాడడం తెలిసిందే. అనంతరం ట్రంప్ "భారతదేశానికి చెందిన ఉత్పత్తులపై ఇక నుంచి అమెరికాలో 18 శాతం సుంకాలు మాత్రమే ఉంటాయి" అని పోస్టు చేశారు. భారత్‌తో వాణిజ్య ఒప్పందానికి ఆమోదం తెలిపినట్టు ప్రకటించారు.

## పాకిస్థాన్ సరిహద్దు సమీపంలో భారత్ 'వాయు' గర్జన

భారత వాయుసేనద తన సైనిక శక్తిని, వ్యూహాత్మక సంసిద్ధతను ప్రదర్శించేందుకు సిద్ధమైంది. రాజస్థాన్‌లోని జైసల్మేర్‌లో, పాకిస్థాన్ సరిహద్దుకు సమీపంలో ఫిబ్రవరి 27న 'వాయు శక్తి 2026' పేరిట భారీ వైమానిక విన్యాసాలు నిర్వహించనుంది. గతంలో సరిహద్దు దాటి ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేసిన 'ఆపరేషన్ సిందూర్' తరహాలో ఈ విన్యాసాలను రూపొందించారు. ఈ ప్రదర్శన ద్వారా భారత వాయు శక్తి సామర్థ్యాలు మరోసారి ప్రపంచం దృష్టిని ఆకర్షించనున్నాయి. ఈ విన్యాసాల్లో వందకు పైగా విమానాలు పాల్గొననున్నాయని రక్షణ శాఖ అధికారులు తెలిపారు. రఫేల్, సుఖోయ్-30, తేజస్, మిగ్-29, జాగ్వార్, మిరాజ్-2000, హాక్ వంటి యుద్ధ విమానాలు లక్ష్యాలను అత్యంత కచ్చితత్వంతో ఛేదించనున్నాయి. వీటితో పాటు స్వదేశీ పరిజ్ఞానంతో తయారైన ప్రచండ్ అటాక్ హెలికాప్టర్ కూడా రాకెట్లను ప్రయోగిస్తుంది. వాయుసేన నుంచి వైదొలిగిన మిగ్-21 విమానం ఈ తరహా విన్యాసాల్లో కనిపించకపోవడం ఇదే తొలిసారి. ఒక కృత్రిమ యుద్ధ వాతావరణాన్ని సృష్టించి, ఇంటిగ్రేటెడ్ ఎయిర్ కమాండ్ అండ్ కంట్రోల్ సిస్టమ్ (×ూజజూ) ద్వారా ఈ మొత్తం విన్యాసాలను పర్యవేక్షించనున్నారు. 'ఆపరేషన్ సిందూర్' సమయంలో పాకిస్థాన్ విమానాలు, క్షిపణుల గమనాన్ని గుర్తించింది ఈ వ్యవస్థే. ఈ ఎక్సర్‌సైజ్‌లో భాగంగా సి-295 రవాణా విమానం మొదటిసారిగా రాత్రిపూట అసాల్ట్ ల్యాండింగ్ డ్రిల్ నిర్వహించనుంది. సి-130జె సూపర్ హెర్క్యులస్ విమానం చిన్న రన్‌వేపై ల్యాండ్ అయి, గరుడ్ కమాండోలను దించి, వెంటనే టేకాఫ్ అవుతుంది. ఈ విన్యాసాల గురించి పాకిస్థాన్‌కు ముందస్తు సమాచారం అందించినట్లు, 'నోటీస్ టు ఎయిర్‌మెన్' జారీ చేసినట్లు అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమానికి పలువురు వీఐపీలతో పాటు, ఢిల్లీలోని సుమారు 40 మిత్రదేశాల రాయబార కార్యాలయాల అధికారులు కూడా హాజరుకానున్నారు.

## తిరుమల లడ్డూపై దుష్ప్రచారం చేస్తున్నారు

తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదంపై ముఖ్యమంత్రి చంద్రబాబు, కూటమి నేతలు చేస్తున్న ఆరోపణలను వైసీపీ ఎంపీలు తీవ్రంగా ఖండించారు. లడ్డూ తయారీలో వాడే నెయ్యిలో జంతువుల కొవ్వు కలిపారన్న ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని, సీబీఐ నివేదిక కూడా ఇదే విషయాన్ని స్పష్టం చేసిందని వారు తెలిపారు. ఉండవల్లిలో కూటమి నేతలు చేసిన విమర్శలకు కౌంటర్‌గా గురువారం ఢిల్లీలో వైసీపీ ఎంపీలు వైవీ సుబ్బారెడ్డి, మిథున్ రెడ్డి, గురుమూర్తి మీడియా సమావేశం నిర్వహించారు. రాజకీయ ప్రయోజనాల కోసం భక్తుల మనోభావాలను దెబ్బతీసేలా చంద్రబాబు వ్యవహరిస్తున్నారని వారు మండిపడ్డారు. లడ్డూ ప్రసాదంలో జంతువుల కొవ్వు కలిపారంటూ వచ్చిన ఆరోపణలపై సుప్రీంకోర్టు నియమించిన ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) విచారణ జరిపి, అందులో నిజం లేదని తేల్చిందని వైసీపీ నేతలు గుర్తుచేశారు. ఆ తర్వాత సీబీఐ కూడా అదే నిర్ధారణకు వచ్చిందని పేర్కొన్నారు. అయినా, కూటమి ప్రభుత్వం కావాలనే విషప్రచారం చేస్తూ, ఫ్లెక్సీలు పెట్టి ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందని వారు ఆరోపించారు.

**ఏ ప్రమాణానికైనా సిద్ధం: వైవీ సుబ్బారెడ్డి**

టీటీడీ మాజీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ.. తనపై చేస్తున్న ఆరోపణల్లో ఏమాత్రం నిజం లేదని, ఎలాంటి పరీక్షకైనా తాను సిద్ధమని సవాల్ విసిరారు. "నేను టీటీడీ ఛైర్మన్‌గా ఎలాంటి అవినీతికి పాల్పడలేదు. తిరుమల పవిత్రతకు భంగం కలిగించే పనులు చేయలేదు. స్వామివారి సాక్షిగా ఏ ప్రమాణం చేయడానికైనా నేను రెడీ. అవసరమైతే దేవుడి ముందు సత్యశోధన (పాలిగ్రాఫ్) పరీక్షకు కూడా సిద్ధంగా ఉన్నాను" అని ఆయన స్పష్టం చేశారు. నెయ్యి సరఫరాను పెంచేందుకే నిబంధనలు సవరించామని, నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడలేదని వివరించారు. వివాదాస్పదమైన 'బోలె బాబా' కంపెనీ సరఫరా నిబంధనల సవరణకు ముందే జరిగిందని, అది కూడా టీడీపీ హయాంలోనే మొదలైందని గుర్తుచేశారు. తనపై ఆరోపణలు ఎదుర్కొంటున్న చిన్న అప్పన్న తన పీఏ కాదని, కేవలం ఏపీ భవన్‌లో లైజన్ ఆఫీసర్ మాత్రమేనని ఆయన తేల్చిచెప్పారు.

**దేవుడిని రాజకీయాలకు వాడుకుంటున్నారు: మిథున్ రెడ్డి**

వైసీపీ లోక్‌సభా పక్ష నేత మిథున్ రెడ్డి మాట్లాడుతూ.. చంద్రబాబు రాజకీయ లబ్ధి కోసం పవిత్రమైన వెంకటేశ్వర స్వామిని కూడా వాడుకుంటున్నారని, ఇది ఘోరమైన తప్పని విమర్శించారు. "సిట్ నివేదిక చంద్రబాబు ఆరోపణలు అబద్ధమని తేల్చింది. దాన్ని జీర్ణించుకోలేక ఇప్పుడు మళ్లీ కొత్త కమిటీలు వేసి బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారు. వైవీ సుబ్బారెడ్డి గారు వెంకటేశ్వర స్వామికి పరమ భక్తుడు. అలాంటి వ్యక్తిపై ఇలాంటి నీచమైన ఆరోపణలు చేయడం దుర్మార్గం" అని మిథున్ రెడ్డి అన్నారు.

**వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికే ఈ కుట్ర: గురుమూర్తి**


తిరుపతి ఎంపీ గురుమూర్తి మాట్లాడుతూ.. సీబీఐ, సిట్ నివేదికలు టీడీపీ ప్రభుత్వానికి చెంపపెట్టు లాంటివని, అందుకే ఆ నివేదికలను పక్కనపెట్టి మళ్లీ కుట్రలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. "ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైంది. ప్రజల నుంచి వస్తున్న వ్యతిరేకతను పక్కదారి పట్టించేందుకే లడ్డూ వివాదాన్ని తెరపైకి తెచ్చారు. గత జనవరి నుంచి టీటీడీ ప్రతిష్టను దెబ్బతీయడమే లక్ష్యంగా పనిచేస్తున్నారు" అని ఆరోపించారు.

తమ ప్రభుత్వ హయాంలో ఆరోపణలు రాగానే 'బోలె బాబా' కంపెనీని బ్లాక్‌లిస్ట్‌లో పెట్టామని, కానీ ఇప్పుడు కావాలనే పాత విషయాలను తవ్వి తీస్తున్నారని విమర్శించారు. దేవుడితో రాజకీయాలు చేసేవారికి తగిన శిక్ష తప్పదని ఆయన హెచ్చరించారు. దర్యాప్తు సంస్థల నివేదికలను గౌరవించి, అసత్య ప్రచారాలను వెంటనే ఆపాలని వైసీపీ నేతలు డిమాండ్ చేశారు.

పెన్ పవర్
సెంట్రల్ ఆంధ్ర
కృష్ణా జిల్లా । ఎన్.టి.ఆర్. జిల్లా । గుంటూరు జిల్లా । పల్నాడు జిల్లా । బాపట్ల జిల్లా


## అంబటి రాంబాబును బలి పశువు చేశారు...కిలారి వెంకట రోశయ్య.

బపెన్ పవర్, గుంటూరు, ఫిబ్రవరి, 05. పేరుకే అంబటి రాంబాబు గుంటూరు జిల్లా వైసీపీ అధ్యక్షులని.... పార్టీని నడిపేది మాత్రం మరోకరు అని జనసేన పార్టీ నాయకులు కిలారి వెంకట రోశయ్య సంచలన వ్యాఖ్యలు చేశారు.అసలు ఈ ఎపిసోడ్ లో అంబటి రాంబాబును బలి పశువు చేశారన్నారు.అంబటి రాంబాబు ఇంటి పై అన్ని గంటలు విధ్వంసం జరిగితే వైసీపీ నేతలు ఎందుకు స్పందించలేదని నిలదీశారు.దీని వెనుక వైసీపీ నేతల కుట్ర ఉందన్నారు.మొదటి నుంచి కాపు నేతలపై వైసీపీ కుట్ర పూరితంగా వ్యవహరిస్తుందన్నారు.జగన్ అయితే అంబటి కాపు టైగర్ అంటారు...సత్తెనపల్లి లో ఆయన వేధించారని గుర్తు చేశారు.కాపు సామాజిక వర్గానికి చెందిన నాకు వైసీపీ అన్యాయం చేసిందన్నారు.గురువారం ఆయన గుంటూరు లో మీడియాతో మాట్లాడుతూ కాపు కార్డు వాడటానికి వైసీపీ సిగ్గు ఉండాలన్నారు.తిరుపతి లడ్డు తుది నివేదిక వచ్చిన తరువాత వాస్తవాలు తెలుస్తాయని వివరించారు.లడ్డు కల్తీ జరగలేదని చెప్పే ధైర్యం జగన్ కు ఉందా అని నిలదీశారు



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు:

పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఫిబ్రవరి 5:
బాపట్ల నియోజకవర్గంలో రూ. 30,60,124/- విలువ గల ముఖ్యమంత్రి సహాయ నిధి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను 73 మంది అర్హులైన లబ్ధిదారులకు ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు అందజేశారు. బాపట్ల నియోజకవర్గంలోని పేద ప్రజల ఆరోగ్య భద్రతకు తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు అన్నారు. గురువారం బాపట్ల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో, నియోజకవర్గంలోని వివిధ మండలాలో వివిధ ప్రాంతాలకు చెందిన 73 మంది అర్హులైన లబ్ధిదారులకు మంజూరైన రూ. 30,60,124/- విలువ గల ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే స్వయంగా అందజేసి, లబ్ధిదారులతో వ్యక్తిగతంగా మాట్లాడి, వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతూ భారీ ఖర్చులతో వైద్యం చేయించుకున్న నిరుపేద కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఒక గొప్ప వరం అని కొనియాడారు. ఎటువంటి మధ్యవర్తులు లేకుండా, నేరుగా అర్హులైన వారికే ఈ సాయం అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ఆయన స్పష్టం చేశారు. పేద ప్రజల ఆరోగ్యంపై భరోసా కల్పిస్తూ, వారికి మెరుగైన వైద్యం అందేలా చూడటమే మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లక్ష్యం అని వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న పేదలకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అందిస్తున్న ఈ సాయం ఎంతో ఊరటనిస్తుందని తెలిపారు. బాపట్ల నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి నేను ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటానని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చూస్తామని బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు పేర్కొన్నారు. బాపట్ల నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, కష్టాల్లో ఉన్న ప్రతి ఒక్కరినీ ఆదుకుంటామని హామీ ఇచ్చారు.తమకు ఆర్థికంగా అండగా నిలిచిన ముఖ్యమంత్రి గారికి మరియు ప్రత్యేక చొరవ తీసుకుని చెక్కులు త్వరగా అందేలా చూసిన ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు కి లబ్ధిదారులు మరియు వారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.సీయం సహాయ నిధి చెక్కులు అందుకున్న 73 మంది లబ్ధిదారుల వివరాలుఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు గొల్లపల్లి శ్రీనివాసరావు, ఏపూరి భూపతి రావు, డైరెక్టర్ మందపాటి ఆంద్రియ, టిడిపి సీనియర్ నాయకులు పమిడి రవీంద్ర, టిడిపి ప్రధాన కార్యదర్శి మాజీ ఎంపీటీసీ బాజీ, బాపట్ల రూరల్ టిడిపి పార్టీ అధ్యక్షులు శ్రీనివాసరావు, ఫరీద్, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## పెదన నియోజకవర్గంలో విద్యుత్ సమస్యల నిర్మూలనే లక్ష్యం

**నూతన ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న**

**-- ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్**



మచిలీపట్నం (పెన్ పవర్) పిబ్రవరి 05:
పెడన నియోజకవర్గంలో విద్యుత్ సమస్యలు లేని నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ అన్నారు..పట్టణంలో పడమట వీధి లో నూతనంగా ఏర్పాటు చేసిన ట్రాన్స్ ఫార్మర్ ను ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ పెడన పట్టణంలో అనేక సమస్యలు ఉన్నాయని వాటి పరిష్కారంలో అందరి సహకారంతో కృషి చేస్తామని అన్నారు. మాపై ఎంతో నమ్మకంతో కూటమి ప్రభుత్వం మద్దతు పలికిన ప్రజల సమస్యల తీర్చడమే మేము లక్ష్యంగా పని చేస్తున్నామని,సమస్య పరిష్కారం అయినప్పుడు మనస్సు తృప్తిగా ఉంటుంది అని అన్నారు.వైసీపీ నాయకులు ఆవాస్తవాలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని వారి మాటలు నమ్మవద్దని అన్నారు. ప్రజలు బుద్ధి చెప్పినప్పటికీ వైసీపీ నాయకులు మాటతీరు,వ్యవహార తీరు మారకపోవడం బాధాకరమని అన్నారు.ప్రతి ఒక్కరు సోలార్ పవర్ ను వినియోగించుకోవాలని ఆయన పిలుపు ఇచ్చారు



## అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడేషన్లు మంజూరు చేయాలి

**బాపట్ల జిల్లా కలెక్టర్ ను కలిసిన జర్నలిస్టులు.**

పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఫిబ్రవరి 5:
బాపట్ల: జిల్లా వ్యాప్తంగా వివిధ పత్రికలలో పనిచేస్తున్న జర్నలిస్టులకు ప్రభుత్వం అందించే అక్రిడిటేషన్ కార్డ్స్ సంబంధించి జనవరి 30 వ తేదీన కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన బాపట్ల జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సమావేశంలో అనేక మంది చిన్న పత్రికలకు సంబంధించిన జర్నలిస్టులు అక్రిడిటేషన్ లు పొంద లేకపోయారనీ వారు కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. అనేక సంవత్సరాలుగా పత్రికా రంగంలో కొనసాగుతూ గౌరవప్రదంగా ప్రభుత్వం అందించే అక్రిడిటేషన్ కోసం ఎన్నో సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న పరిస్థితులలో ఈ విధంగా తీవ్ర అన్యాయం జరగటం వల్ల అనేకమంది నష్టపోవడం జరిగిందనీ కలెక్టర్ కు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో కూడా చిన్న పత్రికలకు సమన్యాయం చేస్తూ అక్రిడేషన్ లు మంజూరు చేయడం జరిగిందని కానీ బాపట్లలో చిన్నచిన్న తప్పిదాలవలన అనేకమంది అక్రిడేషన్లు పొందలేకపోవడం బాధాకరమని ఈ నేపథ్యంలో జిల్లా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్ గా జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సమావేశంలో చర్చించి రెండవ జాబితాలో జర్నలిస్టులు అందరికీ అక్రిడిటేషన్ మంజూరు అయ్యేవిధంగా చొరవ చూపాలని జిల్లా కలెక్టర్ ను కోరారు. ముఖ్యంగా అటెండెన్స్ విషయంలో జర్నలిస్టుల పక్షాన కొంతమేర చొరవ చూపి అందరికీ సమన్యాయం జరిగే విధంగా నిర్ణయం తీసుకోవాలని కోరారు. సర్కులేషన్ సాకుగా చూపించి కొన్ని పత్రికలను చిన్న పత్రికలుగా పేర్కొంటూ నిర్లక్ష్యం వహించే విధానానికి స్వస్తి పలికే విధంగా తగు చర్యలు తీసుకోవాలనీ జర్నలిస్టులు కలెక్టర్ ను కోరారు. వీటిపై సానుకూలంగా స్పందించిన కలెక్టర్ త్వరలోనే అర్హులైన ప్రతి ఒక్కరికి అక్రిడేషన్ మంజూరయ్యే విధంగా కృషి చేస్తానని తెలిపారు. కలెక్టర్ ను కలిసి వినతి పత్రం అందజేసిన వారిలో జంగం దాసు, కాగిత స్టాలిన్ వి మహేష్, జోగి సువర్ణ రాజు, కత్తి రాజు, చేగూడి మరియదాసు, పసుమర్తి చైతన్య, కురువ వీరేశ్, డెమోక్రటిక్ జర్నలిస్ట్ ఎన్. నాగార్జున రెడ్డి, సమాచార & పౌర సంబంధాల శాఖ అధికారి వెంకటరమణ తదితరులు ఉన్నారు.

## కీ"శే"కొత్తూరి సుబ్రహ్మణ్యం జ్ఞాపకార్థం అన్నదాన కార్యక్రమం శ్రీ వాసవి సేవ అన్న ప్రసాద కమిటీ పర్యవేక్షణలో

పెన్ పవర్ కారంపూడి వెంకటేష్ పెనుగొండ్ల ఫిబ్రవరి :--- 4 పల్నాడు జిల్లా కారంపూడి పట్టణం నందు దాతల సహాయంతో గత 19 నెలల నుంచి శ్రీ వాసవి సేవ అన్న ప్రసాద కమిటీ పర్యవేక్షణలో ఈరోజు దాతలుగా చిలకలూరిపేట వాస్తవ్యులు కీర్తిశేషులు కొత్తూరి సుబ్రహ్మణ్యం జ్ఞాపకార్థం అన్నప్రసాద భోజనాలకు సహకరించిన వారు ధర్మపత్ని కొత్తూరి వెంకటరత్నం కుమారుడు కొత్తూరి అనిల్ కుమార్ ధర్మపత్ని శ్రావణి మనవడు రుత్విజ్ మనవరాలు సుగీర్త మరియు కుటుంబ సభ్యులు ఈ నారాయణ సేవా కార్యక్రమంలో అన్న ప్రసాద కమిటీ ఫౌండర్ భవిరిశెట్టి రామారావు, అన్న ప్రసాద మహిళా కమిటీ సభ్యులు చిన్ని లక్ష్మి, మద్దు హైమావతి, సూరే ధనలక్ష్మి, పల్లా పద్మ, వుటుకూరి వాణి, గుండా ప్రసన్న, చిన్ని అనంతలక్ష్మి, వూటుకూరి వెంకాయమ్మ, భాను తేజ, సుంకేసుల జయ, కొల్లిపర వెంకటలక్ష్మి కుమారి, కోట వరలక్ష్మి తదితరులు ఈ నారాయణ సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు



# ద్వాక్రా స్వయం సహాయక సంఘాల రుణాల్లో అక్రమాలపై కఠిన చర్యలు

### పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా ఆదేశాలు

నరసరావుపేట పెన్ పవర్ ప్రతినిధి ఫిబ్రవరి 05: పల్నాడు జిల్లాలో డ్వాక్రా స్వయం సహాయక సంఘాల రుణాల వ్యవహారంలో జరుగుతున్న అక్రమాలపై కఠిన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా నరసరావుపేటలోని జిల్లా కలెక్టరేట్‌లో గురువారం సంబంధిత శాఖల అధికారులతో ఆమె అత్యవసర సమావేశం నిర్వహించారు.
సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, ఇప్పటి వరకు జరిగిన విచారణలో తప్పుడు ధ్రువపత్రాలు, నకిలీ ఫోటోలు వినియోగించడం, కృత్రిమంగా సంఘాలు ఏర్పాటు చేసి అక్రమంగా రుణాలు పొందినట్లు గుర్తించామని తెలిపారు. ఇలాంటి అక్రమాలకు పాల్పడిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, అవసరమైతే వారి ఆస్తులను జప్తు చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే ఆస్తుల అమ్మకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. డ్వాక్రా సంఘాల నిధులను దుర్వినియోగం చేసి మహిళల సొమ్మును దారి మళ్లించిన వారిపై కఠినంగా వ్యవహరిస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు. ఇటువంటి అక్రమాలకు పాల్పడితే జైలు శిక్ష తప్పదని హెచ్చరించారు. ఈ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు, న్యాయ విభాగ ప్రతినిధులు, పోలీసు అధికారులు పాల్గొన్నారు. డ్వాక్రా మహిళలకు అందుతున్న రుణ సదుపాయాలు అర్హులైన వారికే చేరేలా చర్యలు తీసుకుంటామని, వ్యవస్థలో పూర్తి పారదర్శకత తీసుకురావడమే జిల్లా యంత్రాంగ లక్ష్యమని కలెక్టర్ కృతిక శుక్లా తెలిపారు.



01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసీఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# డ్వాక్రా సంఘంలో ఉన్న ప్రతి మహిళ చదవడం,వ్రాయడం నేర్చుకోవాలి

### -మహిళలకు చదువే వజ్రాయుధం-జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్:





పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఫిబ్రవరి 5:
డ్వాక్రా సంఘంలో ఉన్న ప్రతి మహిళ చదువుకోవడం ద్వారా వ్యక్తిగత అభివృద్ధితో పాటు కుటుంబం, సమాజం ఆర్థిక అభివృద్ధి చెందుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ తెలిపారు. గురువారం ఉదయం ఈతేరు గ్రామం, యం పి పి పాఠశాల ఆవరణలో ఉన్న వయోజన విద్యా కేంద్రం లో వయోజన విద్యాశాఖ ద్వారా నిర్వహిస్తున్న అక్షర ఆంధ్ర "అందరికి విద్య మనందరిదీ బాధ్యత" కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాలలోని డ్వాక్రా సంఘాలలో ఉన్న ప్రతి మహిళ చదువుకోవడం ద్వారా వ్యక్తిగత అభివృద్ధితో పాటు కుటుంబం, సమాజం ఆర్థికంగా అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రతి గ్రామంలో ఉన్న డ్వాక్రా సంఘాలలో ఉన్న మహిళలకు వలెంటర్లు ద్వారా సంఘంలో ఉన్న మహిళలకు చదువు చెప్పడం తో పాటు మహిళలు చదవడం, వ్రాయడం నేర్పించాలని వారికి బుక్స్ ను ఇంటికి పంపించాలన్నారు. వయోజన విద్యా కేంద్రం నందు గ్రామంలోని మహిళలతో కలెక్టర్ స్నేహపూర్వకంగా మాట్లాడారు
అక్షరాస్యత చదువుకోవడం ప్రాముఖ్యతను మహిళలకు కలెక్టర్ వివరించారు. ప్రతి ఒక్కరూ అక్షరాస్యులుగా మారే దిశగా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని, అందులో మహిళల అందరు భాగస్వామ్యం కావడం సంతోషంగా ఉన్నారు. ముఖ్యంగా మహిళలు చదువుకుంటే వారి పిల్లల భవిష్యత్తు మరింత మెరుగుపడుతుందని తెలిపారు. అక్షర ఆంధ్ర కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకుని చదవడం, రాయడం నేర్చుకోవాలని మహిళలను ప్రోత్సహించారు. వయోజన విద్య ద్వారా రోజువారీ అవసరాలకు సంబంధించిన విషయాలు, ప్రభుత్వ పథకాలపై అవగాహన పెరుగుతుందని మహిళలకు చూచించారు. మీరు అందరు ఇక్కడికి వచ్చు చదువుకోవడం నాకు చాలా సంతోషంగా ఉందని తెలిపారు. మీరు ఇతర మహిళలకు ఆదర్శం కావాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రతి మహిళను మీరు ఎప్పటి నుండి చదువుకోవడానికి వస్తున్నారు, ఎన్ని రోజుల్లో చదవడం,వ్రాయడం నేర్చుకుంటారని,మీ పిల్లలు చదువుకున్నారా, ఏమి చేస్తురాని వంటి వివరాలను మహిళలను అడిగి తెలుసుకున్నారు. మీ గ్రామంలో ఏమైనా సమస్యలు ఉన్నాయాని మహిళలను అడగా గ్రామం నందు తాగునీటి సమస్య ఉందని,గ్రామంలో సి సి రోడ్లు, డ్రైనేజీ కాల్వలు ఏర్పాటు చేయాలని మహిళలు కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. మీరు చెప్పిన సమస్యలు పరిశీలించి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ వారికి చూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మారతమ్మ, పి డి డిఆర్డీఏ.సింగయ్య, తహసీల్దార్ షేక్ సలీమా,డిప్యూటీ యం పి డి ఓ శ్రీరాములు, వయోజన విద్యాశాఖ అధికారులు మధుసూదన రెడ్డి,మనోరంజన్, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, స్వయం సహాయక సంఘాల మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా సాయుధ పోలీసు బలగాలకు నిర్వహించిన "డీ మొబిలైజేషన్" ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ :

**జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణలో పోలీస్ శాఖలోని ఏఆర్ విభాగం పాత్ర కీలకం**

**మారుతున్న కాలానుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని వృత్తి నైపుణ్యాలను పెంపొందించుకుంటూ విధులు నిర్వహించాలి**

**పోలీస్ సిబ్బంది సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నాము**

**వృత్తిపరమైన సమస్యల పరిష్కారానికి ఎస్పీ సంపర్క్, పోలీస్ సహచర ఓపెన్ హౌస్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం**

**వృత్తిపరమైన, వ్యక్తిగత క్రమశిక్షణను పాటిస్తూ పోలీస్ శాఖ ప్రతిష్ట మరింత పెరిగేలా సాయుధ బలగాల పనితీరు ఉండాలి-జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్**





పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఫిబ్రవరి 5:
శాంతిభద్రతల పరిరక్షణలో ఏఆర్ పోలీస్ విభాగం పాత్ర కీలకమని, వృత్తిపరమైన, వ్యక్తిగత క్రమశిక్షణను పాటిస్తూ పోలీసుశాఖ ప్రతిష్ట మరింత పెరిగేలా సాయుధ బలగాల పనితీరు ఉండాలని జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ తెలిపారు. ఫిబ్రవరి 05న గురువారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయ పెరేడ్ గ్రౌండ్ నందు జిల్లా సాయుధ పోలీసు బలగాలకు నిర్వహించిన మొబిలైజేషన్ ముగింపు కార్యక్రమంలో జిల్లా ఎస్పీ గారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పరేడ్ పరిశీలన వాహనంలో వెళ్లి పోలీసు బలగాల ప్లటూన్లను పరిశీలించారు. ఆ తర్వాత ప్లటూన్ల నుండి గౌరవ వందనం స్వీకరించారు. పెరేడ్, బ్యాండ్ ప్రదర్శన చక్కగా ప్రదర్శించారని సిబ్బందిని ఎస్పీ అభినందించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఏఆర్ సిబ్బంది విధుల్లో నైపుణ్యాన్ని పెంపొందించడానికి ప్రతి సంవత్సరం మొబిలైజేషన్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఏఆర్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న 307 మంది పోలీస్ అధికారులు, సిబ్బందికి జనవరి 19 నుండి 15 రోజుల పాటు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ఉద్యోగంలో చేరే ముందు శిక్షణలో నేర్చుకున్న అంశాలను మరోసారి గుర్తుచేసుకుంటూ, వృత్తిపరంగా మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దుకోవడానికి ఈ తరగతులు దోహదం చేస్తాయన్నారు. మొబిలైజేషన్ కార్యక్రమంలో ఇన్‌డోర్, అవుట్‌డోర్ క్లాసులు, డిపిఓ అధికారుల ద్వారా సర్వీస్ రూల్స్ వివరించడం, అత్యాధునిక ఆయుధాల వినియోగం గురించి వివరించి ఫైరింగ్ ప్రాక్టీస్ చేయించడం, డ్రిల్, మార్చ్ ఫాస్ట్, మాబ్ కంట్రోల్, వీఐపీ ఎస్కార్ట్స్, పీఎస్‌వో విధులు, బీడీ టీమ్, ప్రిజనర్స్ ఎస్కార్ట్, బందోబస్తు విధులు వంటి కీలక అంశాలపై ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు. సాధారణ బందోబస్తు విధుల నుండి శాంతిభద్రతల సమస్యల పరిరక్షణ వరకు ఏఆర్ సిబ్బంది కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. మారుతున్న కాలానుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని వృత్తి నైపుణ్యాలను పెంపొందించుకుంటూ విధులు నిర్వహించాలని తెలిపారు. ఎక్కడైనా శాంతిభద్రతల సమస్యలు తలెత్తినప్పుడు వాటిని అదుపు చేయడంలో సాయుధ బలగాల పాత్ర అత్యంత కీలకమన్నారు. పోలీస్ సిబ్బంది సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగానే అక్టోబర్ నెలలో మెగా మెడికల్ క్యాంప్ నిర్వహించి, సిబ్బందితో పాటు వారి కుటుంబ సభ్యులకు ఉచిత వైద్య పరీక్షలు చేయించామన్నారు. అనారోగ్య సమస్యలు ఉన్నట్లు గుర్తించిన వారికి మెరుగైన చికిత్స నిమిత్తం కార్పొరేట్ ఆసుపత్రులకు పంపడం జరిగిందన్నారు. సిబ్బంది సమస్యల పరిష్కారం కోసం ఎస్పీ సంపర్క్ (ఙూఖఎజ్ఖుతీఎ), పోలీస్ సహచర ఓపెన్ హౌస్ (ౡశీశ్రీఱవఎ ఙూఖష్ట్రఎఙ్ఖుతీ ౡజూవఅ ఎశీబంవ) వంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి శుక్రవారం సాయంత్రం 3 నుండి 5 గంటల వరకు నిర్వహించే ఎస్పీ సంపర్క్ కార్యక్రమంలో సిబ్బంది వారికి ఉన్న శాఖాపరమైన సమస్యలను నేరుగా కాల్ చేసి తెలుపవచ్చునన్నారు. ప్రతి నెల రెండవ శనివారం సాయంత్రం 4 నుండి 5 గంటల మధ్య పోలీస్ సహచర ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. సిబ్బంది స్వయంగా వచ్చి వారి వృత్తిపరమైన సమస్యలను నేరుగా తెలుపవచ్చునన్నారు. సిబ్బందికి ఎవరికి ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే వెంటనే సత్వరం పరిష్కరించడానికి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అలాగే సిబ్బందికి సబ్సిడీ ధరలకే నిత్యావసర సరుకులు, వస్తువులు అందించేందుకు బాపట్లలో త్వరలోనే పోలీస్ వెల్ఫేర్ క్యాంటీన్‌ను అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా వృత్తి నైపుణ్యాలను పెంచుకోవడంతో పాటు ఆరోగ్యం పట్ల అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సిబ్బందికి సూచించారు. క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ జిల్లా ఏఆర్ విభాగానికి, పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే సిబ్బంది ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ప్రజలకు అవగాహన కల్పించే మనమే ముందుగా హెల్మెట్ ధరించి సమాజానికి ఆదర్శంగా నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన అధికారులు, సిబ్బందిని, పరేడ్ కమాండర్ అడ్మిన్ ఆర్ఐ షేక్ మౌలుద్దీన్ లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల ఇంచార్జ్ డీఎస్పీ (సీసీఎస్ డీఎస్పీ) పి. జగదీష్ నాయక్, జిల్లాలోని సీఐలు, ఏఆర్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# మహిళా రక్షణ చట్టాలపై విద్యార్థినిలకు అవగాహన

**మచిలీపట్నంలో హిందూ కళాశాలలో మహిళా పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో కార్యక్రమం**

మచిలీపట్నం (పెన్ పవర్) ఫిబ్రవరి 05:
సమాజంలో మహిళలు, బాలికలపై జరుగుతున్న నేరాల నుంచి తమను తాము ఎలా రక్షించుకోవాలో ప్రతి విద్యార్థిని తెలుసుకోవాల్సిన అవసరం ఉందని మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ వాసా వెంకటేశ్వరరావు అన్నారు. ఈ సందర్భంగా మచిలీపట్నంలోని హిందూ కళాశాల ప్రాంగణం లోగల ా పబ్లిక్ స్కూల్ నందు మహిళా పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐ, పోలీసు అధికారులు పాల్గొని విద్యార్థినిలకు మహిళా రక్షణ చట్టాలు, బాల్యవివాహాల వల్ల కలిగే దుష్పరిణామాలు, సైబర్ నేరాల నుంచి ఎలా రక్షించుకోవాలి, అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన చర్యలపై విపులంగా అవగాహన కల్పించారు. ప్రత్యేకంగా సోషల్ మీడియా వినియోగంలో అప్రమత్తంగా ఉండాలని, అపరిచితుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, మెసేజ్‌లు, లింక్‌లకు స్పందించవద్దని సూచించారు. అలాగే ఆత్మరక్షణకు సంబంధించిన ప్రాథమిక సెల్ఫ్ డిఫెన్స్ పద్ధతులను నేర్చుకోవడం ద్వారా విద్యార్థినిలు తమ భద్రతను మరింత మెరుగుపరుచుకోవచ్చని వివరించారు. ఎలాంటి సమస్య ఎదురైనా భయపడకుండా వెంటనే పోలీసులను సంప్రదించాలని, మహిళా హెల్ప్‌లైన్ నంబర్లు 181, 112లను వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థినిలలో చట్టపరమైన అవగాహన పెరిగిందని, తమ భద్రత పట్ల మరింత జాగ్రత్తగా ఉండాలనే భావన ఏర్పడిందని కళాశాల యాజమాన్యం పేర్కొంది.

## పర్యావరణం పరిరక్షణలో భాగంగా పట్టణ ప్రాంతాలలో వెలువడే చెత్త, మురుగును పద్ధతి ప్రకారం తొలగించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్:



పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఫిబ్రవరి 5:
జాతీయ హరిత ట్రిబ్యునల్ ఆదేశాల అనుసరించి చెత్త తొలగింపుపై జిల్లాస్థాయి కమిటీ సమావేశం గురువారం స్థానిక కలెక్టరేట్ లో జరిగింది. ఘన వ్యర్థాలు నిర్వహణ, తొలగింపుపై మునిసిపల్ కమిషనర్లు దృష్టి సారించాలని కలెక్టర్ ఆదేశించారు. పర్యావరణ సమస్యలు తలెత్తకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. చెత్తతో పర్యావరణానికి హాని, అనర్థాలను కలిగించే అంశాలను అధికారులు తక్షణమే పరిష్కరించాలన్నారు. మురుగునీటి నిర్వహణ విషయంలో అధికారులు అలసత్వం ఉండరాదన్నారు. ప్రతి ఇంటి నుంచి చెత్త, ఘన వ్యర్థాల సేకరణ జరగాలన్నారు. చెత్త, ఘన వ్యర్థాల విభజన నిబంధనలనుసరించి చేపట్టాలన్నారు. ఘన వ్యర్థాలు పర్యావరణానికి హాని కలిగించకుండా ప్రాసెసింగ్ యూనిట్లకు పంపే అంశాలపై అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. చీరాల పట్టణం నుంచి 35.7 టన్నుల చెత్త తొలగింపుపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. సేకరించిన ఘన వ్యర్థాలను జిందాల్ ఫ్యాక్టరీకి పంపేలా ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. ప్రజారోగ్యమే లక్ష్యంతో అధికారులు ప్రణాళికతో పనిచేయాలని సూచించారు. మురుగునీటిని పద్ధతి ప్రకారం పట్టణం నుంచి దిగువ ప్రాంతాలకు మళ్లించడం, బయటకు పంపడం, శుద్ధి చేసే యూనిట్ లను విస్తరింప చేయాలన్నారు. ఈ సమావేశంలో కమిటీ కన్వీనర్ బాపట్ల మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి, కమిటీ సభ్యులైన కాలుష్య నియంత్రణ బోర్డు అధికారులు, ప్రజారోగ్య శాఖ అధికారులు, రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ నారాయణ భట్టు, తదితరులు పాల్గొన్నారు.

# బాపట్ల సేవా సేతుకు ప్రజల మద్దతు

### -పీ4 స్ఫూర్తితో చేపట్టిన కార్యక్రమానికి విస్తృత స్పందన : కలెక్టర్:



పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఫిబ్రవరి 5:
సమాజ సేవకు ముందుకు వచ్చే వారికి 'బాపట్ల సేవా సేతు' ఒక మంచి వేదికగా నిలుస్తోందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ పేర్కొన్నారు. గురువారం బాపట్ల జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని న్యూ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో రిసార్ట్స్ ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో జిల్లాలో బాపట్ల సేవా సేతు ద్వారా చేపడుతున్న వివిధ సేవా కార్యక్రమాల వివరాలను ఆయన వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఝుజూఫ్శ్రీఖ.జూ91.ఎశీఎ వెబ్‌సైట్‌లో ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లు, అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలకు అవసరమైన మౌలిక వసతుల వివరాలను పొందుపరిచినట్లు తెలిపారు. తొలి విడతలో హాస్టళ్లు, అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. దాతలు వెబ్‌సైట్ ద్వారా అవసరాలను తెలుసుకొని, ఆన్‌లైన్‌లో గానీ లేదా సంబంధిత అధికారులకు నేరుగా గానీ సహాయం అందించవచ్చని ఆయన స్పష్టం చేశారు. దాతల ద్వారా అందిన వస్తువుల వివరాలు, బిల్లులు, వాటి వినియోగ స్థితి వంటి సమాచారాన్ని పూర్తిగా వెబ్‌సైట్‌లో అప్‌డేట్ చేయనున్నట్లు తెలిపారు. అలాగే ప్రతి మూడు నెలలకు ఒకసారి క్యూఆర్ కోడ్ స్కాన్ ద్వారా వినియోగ వివరాలను నవీకరించనున్నట్లు చెప్పారు. పీ4 కార్యక్రమ స్ఫూర్తితో ప్రారంభించిన ఈ బాపట్ల సేవా సేతు కార్యక్రమాన్ని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, దాతలు ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రిసార్ట్స్ ప్రతినిధులు, జిల్లా ప్రొబేషన్ ఎక్సైజ్ అధికారి నరేష్, జి.ఎస్.డబ్ల్యూ. కోఆర్డినేటర్ యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

# జగన్ తీరుపై మంత్రి కొల్లు రవీంద్ర ఫైర్...









మచిలీపట్నం (పెన్ పవర్) పిభ్రవరి 05:
వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి తీరు చూస్తే చేసేవన్నీ తప్పుడు పనులు చెప్పేదేమో శ్రీరంగనీతులు అంటూ రాష్ట్ర భూగర్భ గనులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ఘాటుగా మండిపడ్డారు.కృష్ణా జిల్లా మచిలీపట్నంలో ఉన్న అన్నా క్యాంటీన్‌ను మంత్రి కొల్లు రవీంద్ర సందర్శించారు. అక్కడ అందిస్తున్న అల్పాహారం ని స్వయంగా రుచి చూసి నాణ్యతను పరిశీలించారు. క్యాంటీన్ నిర్వహణ కమిటీ సభ్యులు చిత్తజల్లు రాము సహా ఇతర సభ్యుల పనితీరును మంత్రి అభినందించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన మంత్రి, ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలు జగన్మోహన్ రెడ్డికి కొత్తవి కాదన్నారు. గతంలో చేసిన తప్పుడు పనులే ఇప్పుడు బయటపడుతున్నాయని, కానీ మాట్లాడేటప్పుడు మాత్రం నీతులు వల్లిస్తున్నారని తీవ్ర విమర్శలు చేశారు.మాజీ మంత్రి అంబటి రాంబాబు వ్యవహారంలో పోలీసులు ప్రేక్షక పాత్ర వహించారన్న ఆరోపణలపై స్పందించిన మంత్రి, పోలీసులు అక్కడ ఉండి రక్షణ కల్పించడంవల్లే అంబటి బయటపడగలిగాడని వ్యాఖ్యానించారు.రాష్ట్రంలో జరుగుతున్న ప్రతి అంశాన్ని ప్రజలు గమనిస్తున్నారని, నిజాలు త్వరలోనే బయటకు వస్తాయని మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు.



## బాపట్ల పట్టణ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఏఎస్ఐ కె.వెంకటరమణ గుండెపోటుతో మృతి

**ఏఎస్ఐ మృతి పట్ల ప్రగాఢ సంతాపం తెలిపిన జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర: పోలీస్ లాంఛనాలతో దగ్గరుండి అంత్యక్రియలు నిర్వహించాలని పోలీసు అధికారులను ఆదేశించిన జిల్లా ఎస్పీ -అశ్రునయనాలతో వెంకటరమణ అంతిమ యాత్ర**

పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఫిబ్రవరి 5:
బాపట్ల పట్టణ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న కె. వెంకటరమణ మృతి పట్ల జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ప్రగాఢ సంతాపం తెలిపారు. బాపట్ల పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఏఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న కె. వెంకటరమణ (57 సం.లు) ఫిబ్రవరి 4వ తేదీ రాత్రి 10 గంటల సమయంలో తెనాలిలోని హరిత హాస్పిటల్ నందు గుండెపోటుతో మృతి చెందారు. ఆయన పార్థివ దేహాన్ని ఫిబ్రవరి 5వ తేదీ గురువారం పొన్నూరు మండలం గాయంవారి పాలెం లోని వారి స్వగృహం నందు ఉంచగా, బాపట్ల సబ్ డివిజన్ ఇన్‌చార్జ్ డిఎస్పీ (సిసిఎస్ డిఎస్పీ) పి. జగదీష్ నాయక్ బాపట్ల పట్టణ ఇన్‌స్పెక్టర్ ఆర్. రాంబాబు ఇతర పోలీసు అధికారులు, సహ ఉద్యోగులు పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు .వెంకటరమణ 1990 సంవత్సరంలో కానిస్టేబుల్‌గా పోలీస్ శాఖలోకి ప్రవేశించి ఉమ్మడి గుంటూరు జిల్లాలో అనేక పోలీస్ స్టేషన్లలో విధులు నిర్వహించి ఏఎస్ఐగా పదోన్నతి పొంది ప్రస్తుతం బాపట్ల పట్టణ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తూ అకాలంగా స్వర్గస్తులైనారు.ఏఎస్ఐ వెంకటరమణ మృతి పట్ల జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ప్రగాఢ సంతాపం తెలియజేశారు. పోలీస్ యూనిఫామ్ ధరించిన ప్రతి వ్యక్తిదీ ఒకటే కుటుంబమని, అస్మాత్తుగా మరణించడం కుటుంబ సభ్యులలోని వ్యక్తిని కోల్పోవడమేనని తెలిపారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన కుటుంబానికి పోలీస్ శాఖ అండగా ఉంటుందని, శాఖాపరంగా కుటుంబానికి రావాల్సిన అన్ని రకాల పరిహారాలు మరియు రాయితీలు సకాలంలో అందించడానికి కృషి చేస్తామని తెలిపారు.తీవ్ర శోకసంద్రంలో ఉన్న వెంకటరమణ కుటుంబ సభ్యులను పరామర్శించి, దగ్గరుండి పోలీస్ శాఖ అధికార లాంఛనాలతో పార్థివ దేహానికి అంత్యక్రియలు నిర్వహించాలని డిఎస్పీ జగదీష్ నాయక్ ని, బాపట్ల పట్టణ ఇన్‌స్పెక్టర్ రాంబాబును ఎస్పీ ఆదేశించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఏఎస్ఐ పార్థివ దేహానికి పోలీస్ అధికారులు పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. మట్టి ఖర్చుల నిమిత్తం రూ.1,00,000/- నగదును కుటుంబ సభ్యులకు అందజేశారు. అనంతరం గాయంవారి పాలెం సమీపంలో గల స్మశాన వాటికలో పోలీస్ శాఖ అధికార లాంఛనాలతో ఏఎస్ఐ పార్థివ దేహానికి అంత్యక్రియలు నిర్వహించారు.

## ప్రతి రైతుకు పట్టాదారు పాస్ పుస్తకాలను సజావుగా పంపిణీ చేయాలి - జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ



మచిలీపట్నం (పెన్ పవర్) పిభ్రవరి 05:
ఉయ్యూరు మండలంలో పర్యటించి తహసిల్దార్ కార్యాలయాన్ని, ఆకునూరు గ్రామ సచివాలయాన్ని సందర్శించారు. కార్యాలయంలో రికార్డులను పరిశీలించడంతోపాటు, ప్రతి రైతుకు ముసాయిదా పట్టాదారు పాసుపుస్తకం ఇచ్చి ధ్రువీగించుకున్నారా లేదా క్షేత్రస్థాయిలో రీ సర్వే ఎలా జరిగిందో పరిశీలన చేశారు. ఆ గ్రామంలో రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు కలెక్టర్ పంపిణీ చేశారు.అనంతరం కలెక్టర్ రైతులతో ముఖాముఖి మాట్లాడారు. ప్రతి రైతుకు ముసాయిదా పట్టాదారు పాసుపుస్తకం ఇచ్చి ధ్రువీకరించుకున్నారా లేదాపూర్వము చేసిన సర్వేలో విస్తీర్ణంలో ఏమైనా వ్యత్యాసాలు ఉన్నాయా లేదా, పట్టాదారు పాస్ పుస్తకాల సరిగా ఉన్నాయా లేదా అని రైతులను విచారించారు. సరిగా ఉన్నాయని రైతులు చెప్పడంతో జిల్లా కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఏమైనా వ్యత్యాసాలు ఉంటే ఎలా పరిష్కరిస్తారు అని కలెక్టర్ ప్రశ్నించగా రాష్ట్ర భూ పరిపాలన ముఖ్య కమిషనర్( సిసిఎల్ఏ) మార్గదర్శకాల ప్రకారం పరిష్కరిస్తామని సర్వే సిబ్బంది కలెక్టర్కు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉయ్యూరు ఆర్డీఓ బిఎస్ హేలా షారోన్, తహసిల్దార్ సురేష్, రీ సర్వే డీటీ వెంకటేశ్వరరావు, ఆర్ ఐలు, వీఆర్వో, సర్వేయర్లు, రైతులు పాల్గొన్నారు.



# రాజకీయ డ్రామాలకు కాదు, ప్రజల శ్రేయస్సుకే మా పోరాటం

**-మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, అలాగే అంబటి రాంబాబు, జోగి రమేష్‌లకు ఇప్పటికైనా మంచి బుద్ధి ప్రసాదించు స్వామి**

**-నరసరావుపేట కూటమి నాయకులు**

నరసరావుపేట పెన్ పవర్ ప్రతినిధి ఫిబ్రవరి 05: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గత వైసీపీ ప్రభుత్వ హయాంలో తిరుమల లడ్డూ తయారీలో కల్తీ రసాయనాలు కలిగిన మిశ్రమాన్ని ఉపయోగించి భక్తుల ఆరోగ్యంతో చెలగాటం ఆడిన ఘటనపై ఇప్పటికే సిట్ విచారణ జరిపి నివేదికను ఎఫ్ఐఆర్‌లో పొందుపరచి కోర్టుకు సమర్పించడం జరిగింది. ఈ అంశం ద్వారా ప్రజలకు నిజాలు తెలుస్తాయనే ఉద్దేశంతో విచారణ కొనసాగుతుండగా, వైసీపీ నాయకులు అంబటి రాంబాబు, జోగి రమేష్ కలిసి కొత్త డ్రామాకు తెరలేపడం శోచనీయం. ఇరు నాయకులు కులాల మధ్య గొడవలు సృష్టిస్తూ, రాష్ట్రంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా వ్యవహరిస్తున్నారు. ఇలాంటి అనుచిత చర్యలను మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సమర్థించడం అత్యంత విచారకరం. ప్రజాస్వామ్య వ్యవస్థకు, రాష్ట్ర శాంతికి ఇది తీవ్ర హానికరం.
ఈ నేపథ్యంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, అలాగే అంబటి రాంబాబు, జోగి రమేష్‌లకు ఇప్పటికైనా మంచి బుద్ధి ప్రసాదించాలని కోరుతూ, ఎన్డీఏ కూటమి నాయకుల ఆధ్వర్యంలో గురువారం నరసరావుపేట మండలం బరంపేటలోని శ్రీ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో నరసరావుపేట ఎన్డీఏ కూటమి నాయకుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలోజనసేన పార్టీ జిల్లా కార్యదర్శి అద్దేపల్లి ఆనందబాబు, మండల అధ్యక్షులు కృష్ణం శెట్టి గోవిందరావు, హాస్పిటల్ బోర్డు నెంబర్ మిరియాల వెంకట సుబ్బమ్మ, తెలుగుదేశం పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు, నామ ఉదయశ్రీ,
జక్కా నిర్మల, లక్ష్మి, శ్రావణి,




పట్టణ ప్రధాన కార్యదర్శి గుప్తా శ్రీకాంత్,
ఉల్లి చంటి, గోపి, దొడ్డి వినయ్, చింతా నాగరాజు, చావా అనిల్, దేశు కళ్యాణ్, ఆవుల సాయిచంద్ మరియు జనసేన పార్టీ కార్యకర్తలు, జనసైనికులు పాల్గొన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి, రాష్ట్రంలో శాంతి భద్రతలు కాపాడేందుకు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఈ సందర్భంగా ఎన్డీఏ నాయకులు పిలుపునిచ్చారు.

## ఈ నెల 9 మరియు10 తేదీల్లో త్రాగునీటి సరఫరాలో అంతరాయం:..-కమిషనర్ కె.మయూర్ అశోక్..

బపెన్ పవర్, గుంటూరు, ఫిబ్రవరి, 05.
గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలోని తక్కెళ్ళపాడు హెడ్ వాటర్ వర్క్స్ నుండి నీటిని పంపింగ్ చేయు పంపింగ్ లైనుపై సీత నగర్ వద్ద లీకు ఏర్పడి త్రాగునీరు వృధా అవుతున్నదని సదరు లీకు వలన త్రాగునీరు వృధా అవుతుందని, లీకు మరమత్తు పనులను ఈ నెల 9, 10 తేదీల్లో చేయడానికి ఇంజినీరింగ్ అధికారులు కార్యాచరణ సిద్ధం చేసుకున్నారని నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ గురువారం ఒక ప్రకటన ద్వారా తెలియచేశారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, పైప్ లైన్ మరమ్మతుల పనుల కోసం ది.9-2-2026 సోమవారం ఉదయం 6 గంటలు నుండి తక్కెళ్ళపాడు హెడ్ వాటర్ వర్క్స్ ఫిల్టరేషన్ ప్లాంట్ పూర్తిగా నిలిపివేయడం జరుగుతుందన్నారు.
కావున ది. 9వ తేదీ సాయంత్రం నుండి 10వ తేదీ వరకు తక్కెళ్ళపాడు హెడ్ వాటర్ వర్క్స్ పరిధిలోని నెహ్రూనగర్, శారదకాలనీ, వసంతరాయపురం, రాజీవ్ గాంధీ నగర్, హనుమయ్యనగర్, స్తంబాలగరువు, శ్యామలనగర్, గుజ్జనగుండ్ల, కోర్ట్ కాంపౌండ్, ఏటి అగ్రహారం, తారకరామనగర్ రిజర్వాయర్ ప్రాంతాల్లో త్రాగునీటి సరఫరాలో అంతరాయం కలుగుతుందన్నారు.
11వ తేదీ ఉదయం నుండి యధావిధిగా త్రాగునీటి సరఫరా జరుగుతుందని, కావున నగర ప్రజలు గుంటూరు నగర పాలక సంస్థకు సహకరించి ముందుగా తగిన ఏర్పాట్లు చేసుకోవాలని కోరారు.





# నరసరావుపేట స్టేడియం ఎదుట డ్వాక్రా మహిళలు నిరసన

**-డ్వాక్రా మహిళలు రోడ్డుపై బైఠాయించి -రహదారిపై కొద్దిసేపు వాహన రాకపోకలకు అంతరాయం**

నరసరావుపేట పెన్ పవర్ ప్రతినిధి ఫిబ్రవరి 05: నరసరావుపేట స్టేడియం ఎదుట బుధవారం సాయంత్రం డ్వాక్రా మహిళలు ఆందోళనకు దిగారు. నరసరావుపేటకు చెందిన ఆర్.పి. చల్లా కొటేశ్వరి తమను మోసం చేసిందని డ్వాక్రా సభ్యులు ఆరోపిస్తున్నారు. డ్వాక్రా మహిళలు తెలిపిన వివరాల ప్రకారండతమకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా, తమ బ్యాంకు ఖాతాల్లో ఉన్న సుమారు రూ.32 లక్షల పొదుపు సొమ్మును ఆర్.పి. చల్లా కొటేశ్వరి డ్రా చేసుకుందని వారు ఆరోపించారు. మొత్తం 120 మంది డ్వాక్రా మహిళలు కట్టిన డబ్బులను కొటేశ్వరి తన వ్యక్తిగత అవసరాలకు వినియోగించుకుందని బాధితులు పేర్కొన్నారు. ఈ విషయమై పలుమార్లు పోలీసులకు, బ్యాంకు అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు, డ్రా చేసిన డబ్బుల విషయంలో బాధ్యులైన కొటేశ్వరి నుంచి వసూలు చేయకుండా, బ్యాంకు అధికారులు డ్వాక్రా మహిళలకే నోటీసులు జారీ చేస్తూ డబ్బులు చెల్లించాలని ఒత్తిడి చేస్తున్నారని వారు ఆరోపించారు. న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ డ్వాక్రా మహిళలు రోడ్డుపై బైఠాయించి నిరసన చేపట్టారు. ఈ ఆందోళన కారణంగా సత్తెనపల్లి నుంచి నరసరావుపేటకు వెళ్లే ప్రధాన రహదారిపై కొద్దిసేపు వాహన రాకపోకలు నిలిచిపోయాయి. తమకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని డ్వాక్రా మహిళలు స్పష్టం చేశారు.



# ప్రభుత్వ ఉద్యోగులకు రావలసిన బకాయిలను వెంటనే చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలి

## -పలనాడు జిల్లా అధ్యక్షులు స్వర్ణ చినరామిరెడ్డి



నరసరావుపేట పెన్ పవర్ ప్రతినిధి ఫిబ్రవరి 05: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం తరపున ఉద్యోగులకు రావలసినటువంటి వివిధ రకాలైన బకాయిలపై విజ్ఞాపన పత్రాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ప్రభుత్వానికి సమర్పించి చర్యలు తీసుకోవాల్సిందిగా గురువారం నరసరావుపేట స్థానిక శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు ను కలిసి సంఘ ప్రతినిధులు సంఘ అధ్యక్షులు స్వర్ణ. చినరామిరెడ్డి ఆధ్వర్యంలో వినతిపత్రం ఇచ్చి విన్నవించారు. ప్రభుత్వం ఇప్పటికే ఉద్యోగులకు బకాయిలు చెల్లింపు విషయంలో జాప్యం చేస్తుందని ఆ బకాయిలు వేల కోట్ల రూపాయలకు చేరాయని పెండింగులోవున్నా డి ఏలు , పి.ఆర్.సి ఏర్పాటు, మధ్యంతర భృతిపై విడుదలపై ఇప్పటికి స్పష్టమైనటువంటి నిర్దేశించిన ప్రభుత్వం నుంచి రాలేదని విన్నావుంచుకున్నారు. ఈ అంశాలని తక్షణం స్థానిక శాసనసభ్యులు ఉద్యోగ సంఘం ఇచ్చిన విజ్ఞాపన పత్రం ఆధారంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని రామిరెడ్డి కోరారు. సంఘ కార్యదర్శి చుక్క వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సిపిఎస్ రద్దుచేసి ఓపిఎస్ ను పునరుద్ధరించాలని ఉద్యోగుల యొక్క సమస్యలకు పరిష్కారం చూపించాలని 2026, 27 ఆర్థిక సంవత్సరం బడ్జెట్ లో ఉద్యోగుల ప్రయోజనాలకు అదృష్టమైన కేటాయింపులు చూపాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగ సంఘం 175 మంది శాసనసభ్యులు 58 మంది శాసనమండలి సభ్యులు అందరికీ కూడా విజ్ఞాపన పత్రాన్ని అందజేసి ప్రభుత్వానికి ఉద్యోగులకు సమస్యలు పట్ల నిర్ణయం తీసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమస్యలను ముందుకు తుసుకెళ్లేందుకు రాష్ట్ర అధ్యక్షులు కేఆర్ సూర్యనారాయణ, ప్రధాన కార్యదర్శి రమేష్ కుమార్ చేపట్టారని రామిరెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డివి సుబ్బారావు, ఏపీజిఇఎ తాలూకా అధ్యక్షురాలు మొండితోక. ఫ్లోరన్స్, ఉపాధ్యక్షులు వందనం బాబు, డివిజనల్ అకౌంట్స్ ఆఫీసర్ ఎస్వీ నాగేశ్వరరావు, అసిస్టెంట్ ఇంజనీర్ కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ఆరోగ్యమే కుటుంబ ఆర్థికాభివృద్ధికి బలం

## -ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు

నరసరావుపేట పెన్ పవర్ ప్రతినిధి ఫిబ్రవరి 05: నరసరావుపేట మండలం ఎలమందల గ్రామంలో గురువారం నిర్వహించిన స్వర్ణ గ్రామ ఆరోగ్య దర్శని కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ శాసనసభ కమిటీ సభ్యులు, నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా, జిల్లా వ్యవసాయ అధికారి జగ్గారావు, ఐసిడిఎస్ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ ఉమాదేవి, జిల్లా వైద్య శాఖ అధికారి రవికుమార్, హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ- మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి చెందుతుందని అయన పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్య రక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్య సేవలను చేరవేయాలనే ఉద్దేశంతో ప్రతి నెలలో రెండు రోజులు ప్రతి గ్రామానికి 104 వైద్యసేవల వాహనం అందుబాటులోకి వస్తోందని, అందరూ తప్పనిసరిగా వైద్య పరీక్షలు చేయించుకోవాలని అయన సూచించారు. రోగాలు రాకముందే తీసుకోవాల్సిన జాగ్రత్తలు, రోగం వచ్చిన తర్వాత పాటించాల్సిన నివారణ చర్యలపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని ఆయన అన్నారు. స్త్రీ-శిశు సంక్షేమ శాఖ ద్వారా గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారం అందజేస్తున్నామని, కిశోర బాలికలలో రక్తహీనత నివారణకు ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నామని అయన వివరించారు. పేద ప్రజలందరూ ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.




అలాగే బాల్యవివాహాల నిర్మూలనపై, పిల్లల విద్య ప్రాముఖ్యతపై అవగాహన కల్పిస్తూ తల్లిదండ్రులు పిల్లలను తప్పనిసరిగా పాఠశాలకు పంపాలని అయన సూచించారు.

# జగన్, వైసీపీ శ్రేణులపై గుంటూరు తూర్పు ఎమ్మెల్యే ఫైర్...

పెన్ పవర్, గుంటూరు, ఫిబ్రవరి,05.

అధికారంలో ఉన్నప్పుడు పరదాలు కట్టుకుని ప్రజలను కలవకుండా దాక్కున్న పులివెందుల ఎమ్మెల్యే జగన్.. ఇప్పుడు అంబటి పరామర్శ పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా వైసీపీ శ్రేణులను గుంటూరు తరలించి ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం కలిగించి జాతర చేయమేమిటని ? గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ చైర్మన్ నసీర్ ప్రశ్నించారు. స్థానిక తూర్పు శాసనసభ్యుల వారి కార్యాలయంలో గురువారం కూటమి నేతలతో కలిసి ఎమ్మెల్యే నసీర్ విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ సుమారు రెండేళ్ల కాలంలో ఏ రోజు అయినా ప్రజల కోసం బయటికి వచ్చావా ? ఇదేమి పరామర్శ జగన్ అంటూ మండిపడ్డారు. గత ఎన్నికల్లో ప్రజలు ఛీకొట్టినా ఇంకా వైసీపీకి బుద్ధి రాలేదన్నారు. తాడేపల్లి నుంచి గుంటూరుకు కేవలం 35 నిమిషాల సమయం పడుతుందని, అలాంటి కార్యక్రమానికి సుమారు ఏడు గంటలపాటు యాత్రలా చేయడమేమిటని నిలదీశారు. ట్రాఫిక్ తోపాటు అంబులెన్స్ లకు కూడా దారి ఇవ్వాలనే ఇంకితజ్ఞానం మరిచి యాత్ర చేశారని, దీనిని ప్రజలు అసహ్యించుకుంటున్నారని పేర్కొన్నారు. వైసీపీ అధికారంలో ఉండగా రాష్ట్ర చరిత్రలో ఎన్నడూలేని విధంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యాలయంపై దాడి, తెలుగుదేశం పార్టీ స్పోక్ పర్సన్ పట్టాభి ఇంటిపైకి వెళ్లి కుటుంబ సభ్యులను భయభ్రాంతులకు గురి చేసిన విషయం గుర్తు లేదా అని నిలదీశారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు తూర్పు గోదావరి జిల్లాలో చంద్రబాబు నాయుడు యాత్రను జీవో నంబర్ వన్ సాకుతో అడ్డుకున్న విషయం మరిచావా? మంత్రి లోకేశ్ గారి పాదయాత్రను అడ్డుకుంది మీరు కాదా ? మాస్క్ లు లేవని ప్రశ్నించినందుకు డాక్టర్ సుధాకర్ పై పిచ్చివారనే ముద్రవేసి చంపేసింది మీరు కాదా ? అసెంబ్లీ సాక్షిగా తమ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కుటుంబంపై దాడికి పాల్పడిన విషయం గుర్తు లేదా ? ఎవరిది జంగిల్ రాజ్యం ? ఎవరు జంగిల్ రాజా ? ఒక్కసారి ఆలోచించుకో జగన్ ? అంటూ ఎమ్మెల్యే నసీర్ నిప్పులు చెరిగారు. అసెంబ్లీలో ఏ రోజైనా ఎప్పుడైనా ప్రజల గురించి మాట్లాడావా ? రప్పా రప్పా అంటూ సైకోల్లాగా వ్యవహరిస్తోన్న వైసీపీ శ్రేణుల తీరుపై ఏనాడైనా స్పందించావా జగన్ ? అని ప్రశ్నించారు. సీఎం నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్, పోలీసు డిపార్ట్ మెంట్ పైనా ప్రతి నిత్యం అంబటి రాంబాబు అవాకులు, చవాకులు పేలుతుంటే ఎందుకు



స్పందించలేదన్నారు. తిరుమల తిరుపతి లడ్డూ తయారీలో కల్తీ విషయాన్ని కప్పిపుచ్చుకునేందుకు ఇలాంటి జాతరలకు తెరతీశారని చెప్పారు. కల్తీ లడ్డు వ్యవహారంలో వైసీసీ సైకో సైన్యం రూ.235 కోట్లు దోచుకున్నారనే విషయం నిర్ధారణ అవ్వడంతో సమాధానం చెప్పలేకనే అంబటి రాంబాబు, జోగి రమేష్ వంటి వారు చట్ట విరుద్ధ కార్యకలాపాలకు పాల్పడుతున్నారని తెలిపారు. వీరంతా హిందూ ద్రోహులుగా మిగిలిపోతారని విమర్శించారు. ఇప్పటికైనా చేసిన తప్పులు తెలుసుకుని ప్రజలకు క్షమాపణలు చెప్పాలని, మరోసారి ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడుపై మాట్లాడితే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు.

# గంజాయి బ్యాచ్ జేబు దొంగలను ను వేసుకుని జగన్ మోహన్ రెడ్డి పరామర్శ...బోనబోయిన శ్రీనివాస్ యాదవ్, గాదె..

బపెన్ పవర్, గుంటూరు, ఫిబ్రవరి, 05.

జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోనబోయిన శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.

గంజాయి బ్యాచ్ ను వేసుకుని జగన్ మోహన్ రెడ్డి పరామర్శకు గుంటూరు వచ్చారు.

తిరుమల లడ్డూ కల్తీ విషయంలో ఎన్డీ డీబీ రిపోర్టు వచ్చింది. తమపై చర్యలు తీసుకుంటారని భావించి ఈ గొడవలు ప్రారంభించారు.

233 కోట్లు కల్తీ నెయ్యి డబ్బు జగన్ మోహన్ రెడ్డి కి వెళ్ళాయి. దీనంతటికీ ప్రధాన సూత్రధారిగా జగన్ ఉన్నారేమో అని అనుమానం వస్తుంది.

గతంలో మేము పార్టీ మీటింగ్ లకు వెళుతుంటే పోలీసులతో అడ్డుకున్నా మేమెవరినీ ధూషించలేదు.

ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా అధికారులు వారిపని వారు చేసుకుంటూ వెళ్తారు.

కల్తీ నెయ్యి విషయంలో జగన్ మోహన్ రెడ్డి పాత్రను వెలికి తీయాలని కోరుతున్నాం.

అన్ని కులాలకు ప్రాతినిధ్యం వహిస్తూ అభివృద్ధి చేస్తున్న ఏకైక పార్టీ జనసేన.

ఆడ పిల్లలు జోలికి వస్తే వారిని ఆడపిల్లల చేతనే దేహశుద్ధి చేయిస్తాం.

జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు కామెంట్స్

జగన్ పరామర్శ యాత్ర వలన ట్రాఫిక్ కష్టాలతో ప్రజలు అల్లాడారు.

జగన్ కూటమి ప్రభుత్వాన్ని అవహేళన చేయటం గురువింద గింజ సామెత గా ఉంది.

తాడేపల్లి నుంచి గుంటూరు అంబటి ఇంటికి రావటానికి అంత సమయం ఎందుకు..జంగిల్ రాజ్ అనటాన్ని ప్రజలు స్వాగతించరు..రాష్ట్రాన్ని అభివృద్ధి చేసే దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తుంది.నెయ్యి కల్తీ జరగలేదని ఎన్ డి డీ బీ రిపోర్ట్ ఇవ్వలేదు.

పంది కొవ్వు,చేప నూనె లాంటి అవశేషాలు తిరుమల నెయ్యిలో కలిసాయని రిపోర్ట్ లో ఉంది.

అంబటి రాంబాబు విషయంలో కుల ప్రస్తావన ఎందుకు.

నైతికత లేని వ్యక్తి అంబటి రాంబాబు.

రాష్ట్ర ప్రజలందరికీ తిరుపతి లడ్డూ ప్రసాదం లో కల్తీ నెయ్యి వాడారని తెలిసింది.

తిరుపతి ప్రతిష్టను వైసీపీ ప్రభుత్వం దిగజార్చింది.

ప్రజాస్వామ్యంలో ఎవరైనా అధికారంలోకి వస్తే ప్రజలకు మంచి చేస్తామని చెపుతారు,బట్టలు ఊడదీస్తామని



ఎవరూ చెప్పరు.

కూటమి ప్రభుత్వం ప్రజలకి మంచి పాలన అందిస్తుంది.

ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లా కమిటీ సభ్యులు, నగర కమిటీ సభ్యులు, వార్డు అధ్యక్షులు, జనసైనికులు మరియు వీర మహిళలు పాల్గొనడం జరిగింది.

# దేవస్థానం చైర్మన్ ను సత్కరించిన మైనేని



భట్టిప్రోలు, పెన్ పవర్ ఫిబ్రవరి,5:

వేమూరు మండలం పెనుమర్రు గ్రామానికి చెందిన ప్రముఖ ఆధ్యాత్మికవేత్త మైనేని సత్యనారాయణ చౌదరిభీమయ్య వాడపల్లి దేవస్థానం చైర్మన్ ను కలసి శుభాకాంక్షలు తెలియజేశారు. వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం చైర్మన్ గా నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన ముదునూరు వెంకటరాజుగబ్బర్ సింగ్ను గురువారం మైనేని, మర్యాదపూర్వకంగాచైర్మన్ ను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయనను శాలువాతో పూలమాలతో ఘనంగా సత్కరించారు.

అమరావతిలో నీటి సంరక్షణ సదస్సు

# నీటి వినియోగదారుల సంఘాల సమావేశానికి బస్సును జెండా ఊపి ప్రారంభించిన ఆర్టీసీ చైర్మన్ కొన కళ్ళ నారాయణ



మచిలీపట్నం (పెన్ పవర్) పిబ్రవరి

అమరావతి పెరేడ్ గ్రౌండ్లో "నీటి సంరక్షణ - భద్రత - భవిష్యత్" నినాదంతో జరుగుతున్న రాష్ట్ర స్థాయి నీటి వినియోగదారుల సంఘాల సమావేశానికి వెళ్తున్న ప్రతినిధుల బస్సును ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావుతో కలిసి జెండా ఊపి ప్రారంభించడమైనది.

# కోటప్పకొండ తిరుణాళ్లకు ముమ్మర ఏర్పాట్లు

## -నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు





నరసరావుపేట పెన్ పవర్ ప్రతినిధి ఫిబ్రవరి 05: కోటప్పకొండలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని నిర్వహించనున్న త్రికోటేశ్వర స్వామి వార్షికోత్సవ తిరుణాళ్ళ మహోత్సవానికి జరుగుతున్న ఏర్పాట్లను బీసీ వెల్ఫేర్ శాసనసభ కమిటీ సభ్యులు, నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు గురువారం సాయంత్రం ప్రత్యక్షంగా పరిశీలించారు.తిరుణాళ్లను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా విద్యుత్ అంతరాయం లేకుండా జనరేటర్లు సిద్ధంగా ఉంచాలని, వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో తాత్కాలిక వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి అత్యవసర పరిస్థితులకు అంబులెన్సులు అందుబాటులో ఉంచాలని తెలిపారు. పోలీస్ శాఖ పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసి ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని, ఆర్టీసీ అధికారులు భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక బస్సులు నడపాలని సూచించారు. తిరుణాలకు భారీగా భక్తులు తరలివచ్చే అవకాశముండటంతో ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన ఎమ్మెల్యే అధికారులకు పలు మార్గదర్శకాలు జారీ చేశారు. కోటప్పకొండ లో ఎర్ర చెరువు ఘాట్ రోడ్డు వద్ద నిర్వహిస్తున్న పారిశుద్ధ పనులను ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు పరిశీలించారు

# ఆరోగ్యవంతమైన గ్రామాల దిశగా 'స్వర్ణ గ్రామ ఆరోగ్య దర్శిని

## - తహసిల్దార్ వెంకటేశ్వర్లు నాయక్, ఎంపీడీవో గంటా శ్రీనివాస్ రెడ్డి

పెన్ పవర్ కారంపూడి వెంకటేష్ పెనుగొండ్ల ఫిబ్రవరి 4:--

జిల్లాలో ప్రజారోగ్యాన్ని మరింత మెరుగుపరచడం, గ్రామస్థాయిలోనే ఆరోగ్య సమస్యలకు పరిష్కారం చూపడం లక్ష్యంగా జిల్లా కలెక్టర్ కృతిక శుక్ల స్వయంగా రూపకల్పన చేసిన స్వర్ణ గ్రామ ఆరోగ్య దర్శిని కార్యక్రమాన్ని ప్రతి నెలా మొదటి గురువారం నిర్వహించాలని ప్రకటించారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గురువారం కారంపూడి మండలంలోని నరమాలపాడు గ్రామంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) గంట శ్రీనివాస్ రెడ్డి, చిన్న కొదమగుండ్ల గ్రామంలో తహసిల్దార్ ఆర్ వెంకటేశ్వర్లు నాయక్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రామాల్లో ప్రజల ఆరోగ్య పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలించి, వ్యాధులను తొలిదశలోనే గుర్తించి తగిన చికిత్స అందించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రభుత్వ ఆరోగ్య సేవలను ప్రతి గ్రామానికి, ప్రతి కుటుంబానికి చేరువ చేయడం ద్వారా ఆరోగ్యవంతమైన గ్రామాల నిర్మాణం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు, వృద్ధులు ఈ కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని సూచించారు. గ్రామాల్లో పరిశుభ్రత, పారిశుద్ధ్యం పాటిస్తే అనేక రోగాలను నివారించవచ్చని అన్నారు.ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొని ఆరోగ్య పరీక్షలు, అవగాహన కార్యక్రమాల్లో భాగమయ్యారు.



# అమరావతి ఓఆర్ఆర్ 250 అడుగులు...

**అమరావతి, ఫిబ్రవరి 5,పెన్ పవర్** ఏపీ రాజధాని అమరావతికి ఔటర్ రింగ్ రోడ్డుకు సంబంధించి భూసేకరణ ప్రక్రియ జరుగుతోంది. గత నెలలో నోటిఫికేషన్ జారీ చేసి భూమిని సేకరిస్తున్నారు.ఈ క్రమంలో ఓఆర్ఆర్ భూసేకరణ 140 మీటర్ల వెడల్పు బదులు 250 మీటర్ల వెడల్పు కోసం చేపడుతున్నట్లు నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. ఈ క్రమంలో రైతులు ఆందోళన వ్యక్తం చేయగా.. అధికారులు క్లారిటీ ఇచ్చారు. ఆందోళన అవసరం లేదన్నారు.ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిని అన్ని జిల్లాలు కనెక్ట్ చేసేలా ఔటర్ రింగ్ రోడ్డు రాబోతోంది. అమరావతి ఓఆర్ఆర్‌కు సంబంధించి భూసేరణ ప్రక్రియ కూడా చేపట్టారు. గుంటూరు, పల్నాడుతో పాటుగా ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల్లో భూసేకరణ చేపట్టారు. అయితే ఓఆర్ఆర్‌ను 140 మీటర్ల వెడల్పుతో నిర్మిస్తారని ప్రతిపాదించారు. అయితే అమరావతి ఔటర్‌కు సంబంధించిన గెజిట్‌లో మాత్రం 250 మీటర్లుగా పేర్కొన్నారట. దీంతో రైతులు అధికారుల్ని అడిగి క్లారిటీ తీసుకుంటున్నారట.. 250 మీటర్లు ముందు జాగ్రత్త మాత్రమేనని.. ఓఆర్ఆర్‌ను మాత్రం 140 మీటర్ల వెడల్పుతోనే నిర్మిస్తామని అధికారులు చెబుతున్నారట.

మామూలుగా అధికారులకు 3ఏ నోటిషికేషన్ ప్రక్రియ పూర్తి చేయకుండా భూమి సర్వేకు హక్కు ఉండదు అంటున్నారు. అప్పుడు కొలతలు తీసి హద్దులు వేయలేరని.. జీపీఎస్‌పై ఆధారపడాలి అంటున్నారు. జీపీఎస్‌ను 140 మీటర్ల వెడల్పు ప్రామాణికంగా తీసుకుని హద్దులు నిర్ణయిస్తే.. కొన్ని చోట్ల 5 నుంచి 10 మీటర్లు తేడా వస్తుంది అంటున్నారు. అదే జరిగితే ఈ ప్రక్రియ మళ్లీ మొదటి నుంచి ప్రారంభించాల్సి వస్తుందని.. ప్రాజెక్ట్ ఆలస్యం అవుతుందంటున్నారు. అందుకే ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా గెజిట్ నోటిఫికేషన్‌లో 250 మీటర్లుగా పేర్కొన్నారట. భూసేకరణకు సంబంధించి అభ్యంతరాలను స్వీకరించిన తర్వాత సర్వే పూర్తి చేసిన అనంతరం 140 మీటర్లకే కొలత వేసి సరిహద్దులు వేస్తారు. ఆ మేరకు మాత్రమే భూమిని కూడా తీసుకుంటారు.. ఈ అంశాలను తుది నోటిఫికేషన్‌లో పొందుపరుస్తారని చెబుతున్నారు. ఎవరికి ఆందోళన అవసరం లేదంటున్నారు.అమరావతి ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణానికి సంబంధించి ఎన్టీఆర్ జిల్లా పరిధిలోని నాలుగు మండలాల్లోని గ్రామాల్లో భూసేకరణ కోసం గత నెలలో నోటిఫికేషన్ విడుదల చేశారు. అందులో ఓఆర్ఆర్ 140 బదులుగా 250 మీటర్ల భూసేకరణ ఉంటుందని పేర్కొన్నారు. అందుకే రైతులు ఒకింత ఆందోళనలో ఉన్నారట. 140 కాకుండా 250 తీసుకుంటే తాము నష్టపోతామన్నది రైతుల వాదన.. అధికారులు మాత్రం ఎలాంటి ఆందోళన అవసరం లేదంటున్నారు. రైతులకు ఎలాంటి అనుమానాలు అవసరం లేదని.. 140 మీటర్ల భూమి మాత్రమే తీసుకుంటామన్నారు.

03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పొ. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## అరవ బలిపశువు అయ్యారా...

**కడప, ఫిబ్రవరి 5, పెన్ పవర్:** రైల్వే కోడూరు జనసేన ఎమ్మెల్యే అరవ శ్రీధర్ వ్యవహారం వెనక కుట్ర జరిగిందన్న ప్రచారం జరుగుతుంది. అరవశ్రీధర్ చేసింది తప్పే. వివాహిత మహిళతో సంబంధాన్ని కొనసాగించడాన్ని ఎవరూ అంగీకరించరు. అలాగే మహిళ కూడా ఎమ్మెల్యే కావడంతో అరవ శ్రీధర్ అంటే ఇష్టపడి దగ్గరయ్యారు. అయితే వీరు విడిపోవడానికి అనేక కారణాలు వినిపిస్తున్నాయి. అరవ శ్రీధర్ వ్యవహారంపై లైంగిక వేధింపులు రావడంతో జనసేన పార్టీ వెంటనే త్రిసభ్య కమిటీని నియమించింది. నిన్న విచారణ కూడా పూర్తి చేసింది. నివేదిక ఏమిస్తుందన్నది చూడాలి. అయితే అరవ శ్రీధర్ వ్యవహారంలో కొత్త కోణం బయటపడుతుంది. ఎస్సీ యువకుడు కావడంతో కొందరు కావాలనే తమ పట్టు నుంచి జారి పోతారని భావించి ఇద్దరి మధ్య గ్యాప్ క్రియేట్ చేశారంటున్నారు.జనసేన నేత, రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ పై పోలీసు కేసు కూడా నమోదయింది. ఓ మహిళా ఉద్యోగి లైంగిక వేధింపుల ఆరోపణలు చేయడం సంచలనం కలిగించింది. మరొకవైపు అరవ శ్రీధర్ ను సదరు మహిళ పాతిక కోట్ల రూపాయలు డిమాండ్ చేసి బెదిరించిందని ఆరోపణలు కూడా వినిపించాయి. ఓ మహిళ మీడియా ముందుకు వచ్చి ఆరోపణలు చేసినా అరవ శ్రీధర్ పై కేసు నమోదు చేయలేదని విమర్శలు వచ్చాయి. ఈ క్రమంలోనే ఎట్టకేలకు అరవ శ్రీధర్ పై కేసు నమోదైంది. తిరుపతి జిల్లా ఎస్పీకి ఆ మహిళ ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల కూడా ఈ కేసులో దర్యాప్తును వేగంగా కొనసాగించి వాస్తవాలు బయటకు తీసుకు వచ్చే అవకాశాలున్నాయి.అయితే సాధారణంగా ఎస్సీ నియోజకవర్గం అంటే అగ్ర కులాల పెత్తనం ఉంటుంది. దాదాపు అన్ని ఎస్సీ నియోజకవర్గాల్లో ఇదే పరిస్థితి. ఏ పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ అదే పరిస్థితి. గత వైసీపీ ప్రభుత్వ హయాంలోనూ ఎస్సీ ఎమ్మెల్యేలపై అగ్రవర్ణాల నేతల పెత్తనం ఎక్కువగా కనపడేది. కొందరు ధైర్యంగా ఎదురుతిరుగుతారు. చాలా మంది ఎమ్మెల్యే పదవి చాలు అని మౌనంగా ఉంటారు. అరవ శ్రీధర్ కు రైల్వే కోడూరులో అసలు పనే లేదట. ఆయన ఎమ్మెల్యేగా ఉన్నప్పటికీ అసలు పెత్తనం చేసేది మాత్రం టీడీపీకి చెందిన నేతగా చెబుతున్నారు. అతని కనుసన్నల్లోనే ఈ వ్యవహారం సాగుతుంది. ఇద్దరు కలసి ఉండాలని భావించినా ఆ మహిళ అరవ శ్రీధర్ కు తోడుగా ఉంటే తమ పనులు చెల్లుబాటు కావని భావించి ఇద్దరినీ దూరం చేశారంటున్నారు. తొలి నుంచి అరవ శ్రీధర్ ఆ కుటుంబానికి సేవకుడిగానే ఉంటున్నారన్నది టాక్.గత ఎన్నికల్లో జనసేన అధినేత పవన్ కల్యాణ్ రైల్వే కోడూరు నియోజకవర్గం అభ్యర్థిగా యనమల భాస్కరరావును బహిరంగంగానే ప్రకటించారు. యనమల భాస్కర్ రావు స్వతంత్రంగా ఆలోచించే వ్యక్తి కావడంతో అతను ఎమ్మెల్యే అయితే తమ పనులు సాగవని భావించి టీడీపీ నేత ఒకరు చక్రం తిప్పి చివరి నిమిషంలో వైసీపీలో ఉన్న అరవ శ్రీధర్ ను జనసేనలోకి చేర్పించి టిక్కెట్ ఇప్పించారంటున్నారు. అరవ శ్రీధర్ ఏ ప్రారంభోత్సవం, శంకుస్థాపన, ప్రభుత్వ కార్యక్రమాల్లోనైనా నాలుగో స్థానంలోనే ఉంటారని చెబుతున్నారు. ఆ టీడీపీ నేత కుటుంబంలోని ముగ్గురు ముందు వరసలో ఉంటారు. పనిపాటా లేక ఈ యువతికి దగ్గరయ్యారన్నది అందుతున్న సమాచారం మేరకు తెలుస్తోంది. ఆ యువతి చదువుకున్నది కావడంతో తమకు ఇబ్బందిగా మారుతుందని భావించి టీడీపీ నేత ఇద్దరినీ దూరం చేయడంతోనే ఈ వివాదం రచ్చకెక్కిందంటున్నారు.

## పార్టీ నిర్మాణంపై ఫోకస్

**విజయవాడ, ఫిబ్రవరి 5, పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ గత పాలనలో జరిగిన పొరపాట్లను సరిదిద్దుకునే ప్రయత్నంలో పడ్డారు. పార్టీ నిర్మాణం పై ఆయన ఫోకస్ పెట్టినట్లు పార్టీలో ప్రచారం జరుగుతుంది. గత ఎన్నికలలో ఓటమి పాలయి పదకొండు సీట్లకు పరిమితమయిన నాటి నుంచి జగన్ నోట కార్యకర్తల మాట పదే పదే వినిపిస్తుంది. ఒకరకంగా జగన్‌కు జ్ఞానోదయం అయింది. నియోజకవర్గాల వారీగా నేతలు అనుసరిస్తున్న తీరును ఎప్పటికప్పుడు నివేదికలు తెప్పించుకుంటున్న జగన్ త్వరలోనే నియోజకవర్గానికి కార్యకర్తలతో కమిటీలు వేయాలని నిర్ణయించారని తెలిసింది. కార్యకర్తలకు ఇక ఐడి కార్డు, ఇన్స్యూరెన్స్ కల్పించనున్నారు. కార్యకర్తల్లో ఉన్న నిరాశను పారదోలాలంటే కార్యకర్తలను దగ్గరకు తీసుకునే ప్రయత్నాన్ని మొదలు పెట్టారన్నారు.వైఎస్ జగన్ ఎప్పుడూ తన బొమ్మతోనే గెలవాలని భావిస్తుంటారు. తన వల్లనే అధికారంలోకి రావాలని కోరుకుంటారు. 2019 ఎన్నికలలో పాదయాత్రతో అది జరిగినా, 2024 ఎన్నికల్లోనూ అదే మైండ్ సెట్ తో వెళ్లడంతో దారుణ ఓటమిని చవిచూడాల్సి వచ్చింది. అధికారంలో ఉన్నప్పుడు ఏ రోజు కూడా కార్యకర్తల సమాశాలను జరిపింది లేదు. ప్లీనరీ ఏదో ఒకసారి తప్పించి అసలు నిర్వహించలేదు. క్యాడర్ తో కలవడం, వారితో కలసి భోం చేయడం వంటి పనులకు దూరంగా ఉన్నారు. టీడీపీ మహానాడు నిర్వహించేది కార్కకర్తల్లో ఉత్సాహం నింపడానికే. జెండా పట్టుకునే వారికి కనీసం ఏడాదికి ఒకసారి అయినా పలకరించాలన్న ధ్యాసను జగన్ మర్చిపోవడం వల్లనే మొన్నటి ఎన్నికల్లో పోలింగ్ కేంద్రాల వద్ద నిలబడే వారు లేకపోయారుఇక అధికారంలో ఉన్న ఐదేళ్లు పార్టీ కార్యాలయం వైపు కన్నెత్తి కూడా చూడలేదు. ఓటమి తర్వాత గ్రౌండ్ లెవెల్ లో పరిస్థితి అర్థమయింది. నేతలు బయటకు రావడం లేదు. ధైర్యంగా వచ్చే కార్యకర్తలు సయితం నిర్లక్ష్యానికి గురి కావడంతో దూరంగా ఉన్నారు. వాస్తవ పరిస్థితిని అర్థం చేసుకున్న జగన్ ఇక కార్యకర్తలకు పెద్దపీట వేయాలని నిర్ణయించారు. పోలింగ్ బూత్ లను కార్యకర్తలతోనే నియమించాలని నిర్ణయించారు. వారికి అన్ని రకాల సదుపాయాలను పార్టీ పరంగా కల్పించాలని డిసైడ్ చేసినట్లు తెలిసింది. ఇక మరొకవైపు అభ్యర్థుల ఎంపికపై కూడా టీడీపీ తరహాలోనే తన నిర్ణయం కాకుండా కార్యకర్తలు, ఐవీఆర్ఎస్ ద్వారా జనాభిప్రాయాన్ని తీసుకోవాలని జగన్ నిర్ణయించినట్లు సమాచారం. మొత్తం మీద జగన్ కార్యకర్తలకు చేరువయ్యే ప్రయత్నాలు ఎంత వరకూ ఫలిస్తాయన్నది మాత్రం కాలమే సమాధానం చెబుతుంది.

## అంబటి అరెస్ట్ - వైసీపీ ప్లాన్ బి?

**గుంటూరు, ఫిబ్రవరి 5, పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు ఇప్పుడు ఎవరికీ అర్థం కానంత గజిబిజిగా మారాయి. కొద్ది రోజులుగా తిరుమల లడ్డూ కల్తీ అంశంపై సిట్ ఛార్జ్‌షీట్ దాఖలు చేయడం, అసలు నెయ్యే వాడలేదని చెప్పడం, మాజీ టీటీడీ అధికారుల పేర్లు బయటకు రావడం వైసీపీని డిఫెన్స్‌లో పడేసింది. అదే సమయంలో జంతువుల కొవ్వులేదన్న అంశం ఆధారంగా ఎదురుదాడి ప్రారంభించింది. ఈ సమయంలో హఠాత్తుగా రాజకీయం మారిపోయింది. మాజీ మంత్రి అంబటి రాంబాబు వంటి నేతలు ఉద్దేశపూర్వకంగా అత్యంత అసభ్యకరమైన పదజాలాన్ని ఉపయోగించడం ప్రారంభించారు. ఇదంతా ఓ డైవర్షన్ గేమ్‌గా కనిపిస్తోంది. అంబటి రాంబాబు కారులో కూర్చుని మీడియా ప్రతినిధిని పిలిపించుకుని మరీ బూతులు తిట్టడం యథాలాపంగా జరిగింది కాదని స్పష్టమవుతోంది. ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే ప్రభుత్వం కచ్చితంగా స్పందిస్తుందని, అరెస్టులు జరుగుతాయని వారికి ముందే తెలుసు. అరెస్టు జరిగినప్పుడు దాన్ని రాజకీయ కక్ష గా చిత్రించడం, కాపు సామాజికవర్గ కార్డును వాడటం ద్వారా వైసీపీ తన క్యాడర్‌లో మళ్లీ ఊపు తీసుకురావాలని చూస్తోంది. అంబటిని 14 రోజుల రిమాండ్‌కు పంపడం, ఆయనపై 16కు పైగా కేసులు నమోదు కావడం ద్వారా ఒక రకమైన పొలిటికల్ విక్టిమైజేషన్ ఇమేజ్‌ను సృష్టించేందుకు వైసీపీ ప్రయత్నిస్తోంది.వైసీపీ నేతలు సృష్టించిన ఈ బూతుల డైవర్షన్ ట్రాప్‌లో పడకుండా కూటమి ప్రభుత్వం అప్రమత్తమైంది. అరెస్టులు, దాడుల వల్ల టాపిక్ మారుతోందని గమనించిన చంద్రబాబు నాయుడు, వెంటనే తన నేతలను అలర్ట్ చేశారు. చర్చను మళ్లీ లడ్డూ అంశంపైకే తీసుకువచ్చేలా మంగళవారం కేబినెట్ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. కేవలం సిట్ నివేదికకే పరిమితం కాకుండా, అందులోని లోపాలను , అసలు సూత్రధారులను పట్టుకోవడానికి ఒక ప్రత్యేక విచారణ కమిషన్‌ను ఏర్పాటు చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. దీని ద్వారా వైసీపీ బూతుల డైవర్షన్ ప్లాన్‌ను చెక్ పెట్టి, మళ్లీ లడ్డూ అస్త్రంతోనే వారిని డిఫెన్స్‌లోకి నెట్టింది.ఏపీ రాజకీయాల్లో ఈ మలుపులు అంతా ఒక ముందస్తు ప్రణాళిక ప్రకారమే సాగుతున్నట్లు కనిపిస్తోంది. వైసీపీ తరపున ప్లాన్ చేస్తున్నది ఎవరో కానీ.. చర్చను లడ్డూ కల్తీ వంటి సెంటిమెంట్ ఇష్యూ నుంచి రాజకీయ ప్రతీకారం ఇష్యూలోకి మార్చడంలో కొంతవరకు సక్సెస్ అయ్యారు.

# రాజ్యసభకు చిరంజీవి...?

**విజయవాడ, ఫిబ్రవరి 5, పెన్ పవర్:**
ఏపీలో రాజకీయాలు ఆసక్తికరంగా మారుతున్నాయి. కూటమి 20 నెలల పాలన పూర్తి చేసుకుంది. ప్రజల్లో ఒక రకమైన సంతృప్తి కనిపిస్తోంది. కానీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలం పుంజుకునేందుకు ప్రయత్నాలు చేస్తోంది. ఈ క్రమంలో దూకుడుగా వ్యవహరిస్తోంది. అయితే టిడిపి శ్రేణులు గట్టిగానే ఢీకొడుతున్నాయి. వారితో పోల్చుకుంటే జనసేన నేతలు స్పందించడం లేదు. దీనిపైనే చర్చ నడుస్తుండగా పార్టీ శ్రేణులకు గట్టి సంకేతాలు పంపారు పవన్ కళ్యాణ్. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని గట్టిగా ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. ఇటువంటి పరిస్థితుల్లో ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ భేటీ అయ్యారు. వారిద్దరి మధ్య కీలక రాజకీయ చర్చలు జరిగాయి. లడ్డూ వివాదం నేపథ్యంలో.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విషయంలో అనుసరించాల్సిన అంశాలపై వారిద్దరి మధ్య చర్చ సాగింది. సహజంగానే ఇద్దరు నేతల ఏకాంత భేటీ అంటే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గురించి అయి ఉంటుంది. మరోవైపు ఇటీవల పవన్ ఢిల్లీ వెళ్లి వచ్చారు. దీంతో ఇద్దరి భేటీకి ప్రాధాన్యత సంతరించుకుంది.తిరుమల లడ్డూ తయారీకి సంబంధించి వాడిన నెయ్యిలో వైసిపి హయాంలో జంతు కొవ్వు కలిసిందన్నది ప్రధాన ఆరోపణ. సుప్రీంకోర్టు ఆదేశాలతో ఏర్పాటైన ప్రత్యేక దర్యాప్తు బృందం గత కొద్ది నెలలుగా విచారణ చేపట్టింది. ఇటీవల కోర్టులో చార్జిషీట్ దాఖలు చేసింది. మరోవైపు సిబిఐ ల్యాబ్ నిర్ధారణ అంటూ ఒక విషయం బయటపడింది. ఆ నెయ్యిలో జంతు కొవ్వు కలపలేదన్నది ఒక వాదన. వాడినది మాత్రం ఆవు పాలతో తయారు చేసిన నెయ్యి కాదని.. కొన్ని రసాయనాల మిశ్రమాలతో తయారు చేసింది అంటూ మరో వాదన. ఈ విషయంలో అధికార విపక్షాల మధ్య గట్టి ఫైట్ నడుస్తోంది. ఈ క్రమంలోనే రాష్ట్రవ్యాప్తంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా ఫ్లెక్సీలు వెలిసాయి. దానికి వ్యతిరేకంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పాప ప్రక్షాళన యాత్ర చేపట్టింది. అందులో భాగంగా మాజీమంత్రి అంబటి రాంబాబును టిడిపి శ్రేణులు అడ్డగించాయి. ఈ క్రమంలో ఆయన సీఎం చంద్రబాబుపై బూతు వ్యాఖ్యలు చేశారు. ఆయన అరెస్టు జరిగింది. ఈరోజు అంబటి కుటుంబ సభ్యులను జగన్మోహన్ రెడ్డి పరామర్శించారు. అయితే ఈ ఎపిసోడ్ నేపథ్యంలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ల భేటీ ప్రాధాన్యత సంతరించుకుంది.అయితే ఇటీవల ఢిల్లీ వెళ్లి వచ్చారు పవన్ కళ్యాణ్. కేంద్ర మంత్రులను కలిసి రాష్ట్రంలో పెండింగ్



ప్రాజెక్టులపై చర్చించారు. అయితే హోం శాఖ మంత్రి అమిత్ షాను కలవడం మాత్రం కొత్త చర్చకు దారితీసింది. రాజ్యసభ పదవి కోసమే పవన్ ఢిల్లీ వెళ్లారని ప్రచారం జరిగింది. ఈ ఏడాది జూన్లో ఏపీ నుంచి నలుగురు రాజ్యసభ సభ్యులు పదవీ విరమణ చేయనున్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన ఆళ్ల అయోధ్య రామిరెడ్డి, పిల్లి సుభాష్ చంద్రబోస్, పరిమళ్ నత్వాని.. టిడిపికి చెందిన సానా సతీష్ పదవీ విరమణ చేయనున్నారు. గతంలో నాలుగు రాజ్యసభ పదవులకు గాను.. బిజెపి, టిడిపి రెండు పదవులు చొప్పున తీసుకున్నాయి. జనసేనకు రాజ్యసభలో ఇంతవరకు ప్రాతినిధ్యం లేదు. అందుకే ఈసారి తమకు చాన్స్ ఇవ్వాలని కోరేందుకు పవన్ కళ్యాణ్ ఢిల్లీ వెళ్లినట్లు ఒక ప్రచారం అయితే మాత్రం జరిగింది.అయితే ఈరోజు సీఎం చంద్రబాబుతో పవన్ కళ్యాణ్ భేటీ రాజ్యసభ పదవుల కోసమేనన్న చర్చ నడుస్తోంది. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో జనసేనకు ఒక రాజ్యసభ పదవి ఖాయమని తెలుస్తోంది. ప్రధానంగా లింగమనేని రమేష్ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. కానీ ఇప్పుడు పవన్ కళ్యాణ్ చిరంజీవి పేరు తెరపైకి తెస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. చిరంజీవిని రాజ్యసభకు పంపితే జరిగే లాభనష్టాలు గురించి వారిద్దరూ చర్చించుకున్నట్లు కూడా టాక్ నడుస్తోంది. గతంలో కూడా చిరంజీవి విషయంలో రకరకాల ప్రచారాలు జరిగాయి. వైసిపి కూడా చిరంజీవిని రాజ్యసభకు ప్రమోట్ చేయాలని ప్రయత్నించినట్లు ఊహాగానాలు వచ్చాయి. అయితే ఇప్పుడు మరోసారి పవన్ చిరంజీవిని రాజ్యసభకు పంపిస్తే ఎలా ఉంటుందన్న ఆలోచన చేస్తున్నట్లు సమాచారం. అయితే రాజకీయాలకు దూరంగా.. సినిమాల్లో బిజీగా ఉన్నారు చిరంజీవి. అందుకే ఈ ప్రచారంలో ఎంత వాస్తవం ఉందనేది తెలియాలి.

# లాభాల్లోకి వైజాగ్ స్టీల్ ప్లాంట్

**విశాఖపట్టణం, ఫిబ్రవరి 5, పెన్ పవర్:**
విశాఖ ఉక్కు మళ్లీ లాభాల్లోకి వచ్చింది. కేంద్ర ప్రభుత్వం అందించిన ఊతం విశాఖ స్టీల్ ప్లాంట్ ను లాభాల దిశగా పయనింప చేసేందుకు దోహదపడింది. ఏడాదిన్నరలో అనూహ్య ప్రగతి సాధించిన రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ 2026 జనవరిలో యాభై నాలుగు కోట్ల లాభాన్ని ఆర్జించింది.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి నిరంతరం అందిన సహకారంతో గతంలో ఎదుర్కొన్న నష్టాల నుంచి బయటపడిన విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రస్తుతం రోజుకు 19,401 టన్నుల హాట్ మెటల్ ఉత్పత్తి చేస్తోందని ఆ ప్లాంట్ సీఎండీ ముఖ్యమంత్రికి వివరించారు. 2024–25 రెండో త్రైమాసికంలో రోజుకు కేవలం 9,215 టన్నుల హాట్ మెటల్ ను మాత్రమే ఉత్పత్తి చేయగలిగామని తెలిపారు. ప్రస్తుతం మూడు బ్లాస్ట్ ఫర్నేస్ లు పూర్తిగా పని చేస్తుండటంతో ఉత్పత్తి భారీగా పెరిగిందని అధికారులు సీఎంకు తెలియచేశారు. స్టీల్ ప్లాంట్ కెపాసిటీ యుటిలైజేషన్ లో రికార్డు స్థాయిలో 94 శాతానికి చేరుకుందని తెలిపారు. గత ఏడాది 45 శాతం మాత్రమే ఉత్పత్తి సామర్థ్యంతో పనిచేయగలిగామని అన్నారు. పన్నులు, విద్యుత్ బకాయిలు, నీటి సరఫరా లాంటి వేర్వేరు అంశాల్లో రాష్ట్ర




ప్రభుత్వం అందించిన సహకారంతో ఆర్థికంగా నష్టాల నుంచి విశాఖ స్టీల్ ప్లాంట్ లాభాల దశకు చేరుకుందని వివరించారు.కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన రూ.11,440 కోట్ల సాయంతో స్టీల్ ప్లాంట్ నిలదొక్కుకుని మంచి ఫలితాలు సాధిస్తుందని చెప్పారు. 2026 జనవరిలో రూ.54 కోట్లు లాభాన్ని ఆర్జించగలిగామని తెలియచేశారు. ప్రస్తుతం ఆర్ఐఎన్ఎల్ కు క్రెడిట్ రేటింగ్ కూడా పెరిగినట్టు స్పష్టం చేశారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి అన్ని విభాగాల్లోనూ నూతన విధానాలను ప్రవేశపెట్టి స్టీల్ ప్లాంట్ ను మరింత బలోపేతం

చేయాలని అధికారులకు సూచించారు. కార్మికుల, ఉద్యోగులు, అధికారులు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతోనే ఈ విజయం సాధ్యం అయ్యింది అన్నారు. విశాఖ స్టీల్ అంటే ప్రసిద్ధి అని దానిని కాపాడుకునేందుకు అవసరమైన చర్యలు ప్రభుత్వంతో పాటు ఉద్యోగులు కూడా తీసుకోవాలని సూచించారు.

## పాక్ వచ్చినా రాకున్నా.. మేము కొలంబో వెళ్తున్నాం..

# సైలెన్స్ బ్రేక్ చేసిన టీమిండియా కెప్టెన్ సూర్య




**హైదరాబాద్ పెన్ పవర్:** టీ20 వరల్డ్ కప్ లో ఇండియా, పాకిస్తాన్ మ్యాచ్ ల విషయంలో సస్పెన్స్ కొనసాగుతూనే ఉంది. పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని శ్రీలంకలో ఇండియా, పాక్ మ్యాచ్ లను షెడ్యూల్ చేసింది ఐసీసీ. అయినప్పటికీ.. తాము ఇండియాతో గేమ్ ను బాయ్ కాట్ చేస్తున్నట్లు పాక్ ప్రకటించడంతో అప్పటి నుంచి అనిశ్చితి కొనసాగుతూనే ఉంది. ఈ అంశంపై టీమిండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ తొలిసారి స్పందించాడు. తాము ఆడటానికి సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించాడు. టోర్నమెంట్ కు ముందు ఏర్పాటు చేసిన కెప్టెన్స్ మీట్ సందర్భంగా.. పాక్ తో ఆడటానికి తాము సిద్ధంగా ఉన్నామని చెప్పాడు. పాకిస్తాన్ ఆడటానికి సిద్ధంగా లేకున్నా తాము మాత్రం కొలంబో వెళ్తున్నట్లు స్పష్టం చేశాడు. అందుకోసం టికెట్లు కూడా బుక్ చేసుకున్నట్లు తెలిపాడు. మా మైండ్ సెట్ క్లియర్ గా ఉంది.. ఆడమని మేము చెప్పలేదు. అలా చెప్పింది వాళ్లు.. మా ఫ్లైట్స్ బుక్కయ్యాయి.. కొలంబో వెళ్తున్నాం.. ముందుగా యూఎస్ఏ, కెనడా తర్వాత కొలంబో కు వెళ్తాం.. అంటూ క్లారిటీ ఇచ్చాడు సూర్య. పాకిస్తాన్ జట్టు తమ షెడ్యూల్డ్ గ్రూప్ మ్యాచ్‌లో పాల్గొనడంపై అనిశ్చితి ఉన్నప్పటికీ, రాబోయే ు20 ప్రపంచ కప్ 2026 కోసం తమ జట్టు సన్నాహాలు మారలేదని సూర్యకుమార్ యాదవ్ స్పష్టం చేశాడు. ఈ టోర్నమెంట్‌లో గ్రూప్ స్టేజ్ లో ఇండియా

నాలుగు మ్యాచ్‌లు ఆడుతుంది . 2026 ఫిబ్రవరి 7న ముంబైలో అమెరికాతో తమ ప్రచారాన్ని ప్రారంభిస్తుంది. ఆ తర్వాత ఫిబ్రవరి 12న న్యూఢిల్లీలో నమీబియాతో తలపడుతుంది. ఈ రెండు మ్యాచ్ లు తర్వాత.. అత్యంత ఆసక్తి కలిగిన మ్యాచ్.. ఫిబ్రవరి 15న కొలంబోలో పాకిస్తాన్‌తో జరగనుంది, ఫిబ్రవరి 18న అహ్మదాబాద్‌లో నెదర్లాండ్స్‌తో జరిగే మ్యాచ్ తో గ్రూప్ మ్యాచ్ లు ముగుస్తాయి. గ్రూప్ స్టేజ్ తర్వాత, ప్రతి గ్రూప్ నుండి అగ్రస్థానంలో నిలిచిన రెండు జట్లు సూపర్ 8 కు చేరుకుంటాయి, అక్కడ వాటిని నాలుగు గ్రూపులుగా విభజించారు. ఆ గ్రూపుల నుండి టాప్ లో నిలిచిన జట్లు సెమీ-ఫైనల్స్‌కు అర్హత సాధిస్తాయి. టోర్నమెంట్‌లో భారత్, పాకిస్తాన్ జట్లు రెండూ ముందుకు సాగితే, ఫైనల్‌లో తిరిగి మ్యాచ్ జరిగే అవకాశం ఉంది. అయితే, అలాంటి సందర్భంలో పాక్ పాల్గొంటుందా లేదా అనే దానిపై పాకిస్తాన్ వైఖరి ఇంకా అస్పష్టంగా ఉంది.

# టీ20 వరల్డ్ కప్ వివాదం... పాక్ ప్రధానికి థ్యాంక్స్ చెప్పిన బంగ్లాదేశ్ క్రీడా సలహాదారు

**భారత్‌తో మ్యాచ్ బహిష్కరణ నిర్ణయంపై పాక్‌కు బంగ్లాదేశ్ ధన్యవాదాలు**

**బంగ్లాదేశ్‌కు మద్దతుగా భారత్‌తో మ్యాచ్ ఆడబోమని స్పష్టం చేసిన పాక్ ప్రధాని**

**టీ20 ప్రపంచకప్ నుంచి బంగ్లాదేశ్‌ను తొలగించడాన్ని నిరసిస్తూ ఈ నిర్ణయం**

**పాకిస్థాన్ నిర్ణయంపై ఐసీసీ తీవ్ర హెచ్చరిక, పునరాలోచించుకోవాలని సూచన**




**హైదరాబాద్ పెన్ పవర్:** టీ20 ప్రపంచకప్ నుంచి బంగ్లాదేశ్‌ను తొలగించినందుకు నిరసనగా, భారత్‌తో జరగాల్సిన మ్యాచ్‌ను బహిష్కరించాలని పాకిస్థాన్ తీసుకున్న నిర్ణయంపై బంగ్లాదేశ్ యువజన, క్రీడల సలహాదారు ఆసిఫ్ నజ్రుల్ హర్షం వ్యక్తం చేశారు. బంగ్లాదేశ్‌కు సంఘీభావంగా ఈ నిర్ణయం తీసుకున్న పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్‌కు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ మేరకు గురువారం ఫేస్‌బుక్‌లో ఆయన ఒక పోస్ట్ పెట్టారు. పాక్ ప్రధాని వ్యాఖ్యలను ఆసిఫ్ నజ్రుల్ తన పోస్ట్‌లో ఉటంకించారు. "టీ20 ప్రపంచకప్ నుంచి బంగ్లాదేశ్‌ను తొలగించినందుకు నిరసనగా భారత్‌తో మ్యాచ్‌ను బహిష్కరించాలని మా దేశం నిర్ణయించింది. క్రీడా మైదానంలో రాజకీయాలు ఉండకూడదు. మేం బంగ్లాదేశ్‌కు పూర్తిగా మద్దతుగా నిలవాలి" అని షెహబాజ్ షరీఫ్ బుధవారం ఇస్లామాబాద్‌లో జరిగిన కేబినెట్ సమావేశంలో అన్నట్లు నజ్రుల్ పేర్కొన్నారు. ఫిబ్రవరి 15న కొలంబోలోని ఆర్. ప్రేమదాస స్టేడియంలో భారత్‌తో జరగాల్సిన గ్రూప్-స్టేజ్ మ్యాచ్‌లో పాల్గొనబోమని పాకిస్థాన్ ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే, పాక్ నిర్ణయంపై అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) తీవ్రంగా స్పందించింది. ఇలా ఎంపిక చేసిన మ్యాచ్‌లలో మాత్రమే పాల్గొనడం ప్రపంచ క్రీడా స్ఫూర్తికి విరుద్ధమని హెచ్చరించింది. ఈ నిర్ణయం పాకిస్థాన్ క్రికెట్‌పై దీర్ఘకాలిక ప్రభావం చూపుతుందని, పీసీబీ పునరాలోచించుకోవాలని ఐసీసీ సూచించింది. భద్రతా కారణాల దృష్ట్యా తమ జట్టును భారత్‌కు పంపేందుకు బంగ్లాదేశ్ ప్రభుత్వం నిరాకరించడంతో, ఆ జట్టును టీ20 ప్రపంచకప్ నుంచి తప్పించారు. తమ మ్యాచ్‌లను శ్రీలంకకు మార్చాలన్న బంగ్లా విజ్ఞప్తిని ఐసీసీ తిరస్కరించింది. దీంతో బంగ్లాదేశ్ స్థానంలో స్కాట్లాండ్‌ను టోర్నీలోకి తీసుకున్నారు.

# బ్యాట్ పట్టుకోవటం తెలియని వాళ్లు క్రికెట్ కమిటీల్లో ఉంటారా.. ఉండాల్సింది మాజీ క్రికెటర్లు కదా



**హైదరాబాద్ పెన్ పవర్:** కనీస అనుభవం లేని వ్యక్తులు క్రీడా సంస్థలను నిర్వహించడంపై సుప్రీం కోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. అసలు బ్యాట్ ఎలా పట్టుకోవాలో తెలియని వారు కాకుండా రిటైర్డ్ క్రికెటర్లు, అనుభవం ఉన్న వారు క్రికెట్ కమిటీలకు నాయకత్వం వహించాలని దేశ సర్వోన్నత న్యాయస్థానం సూచించింది. 2026, జనవరి 6న జరగాల్సిన మహారాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ (ఎంసీఏ) ఎన్నికలపై బాంబే హైకోర్టు స్టే విధించింది. బంధుప్రీతి, తమకు అనుకూలంగా ఉన్నవారికే పదవులు కట్టబెడుతున్నారంటూ హైకోర్టు ఎన్నికలను నిలిపేసింది. దీంతో బాంబే హైకోర్టు ఉత్తర్వులను సవాల్ చేస్తూ ఎంసీఏ, మరికొందరు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్లపై సీజేఐ సూర్యకాంత్, న్యాయమూర్తులు జోయ్‌మల్య బాగ్చి, విపుల్ ఎం పంచోలిలతో కూడిన త్రిసభ్య ధర్మాసనం విచారణ చేపట్టింది. బాంబే హైకోర్టు ఉత్తర్వులపై స్టే విధించేందుకు సుప్రీంకోర్టు ధర్మాసనం నిరాకరించింది. ఈ సందర్భంగా సీజేఐ సూర్యకాంత్ కీలక వ్యాఖ్యలు చేశారు. మహారాష్ట్ర క్రికెట్ అసోసియేషన్‌లో సభ్యుల సంఖ్యను ఎందుకు ఒకేసారి భారీగా పెంచారని ప్రశ్నించారు. ఎంసీఏ తన సభ్యత్వాన్ని 300కి విస్తరించాలనుకుంటే.. ఆ స్థానాల్లో అంతర్జాతీయ రిటైర్డ్ ఆటగాళ్ల, అనుభవజ్ఞులను నియమించాలని సూచించారు. ఆటగాళ్ల వల్లే క్రీడా సంఘాలు ఉన్నాయని.. నిర్వాహకుల వల్ల కాదని చురకలంటించారు. అసలు బ్యాట్ ఎలా పట్టుకోవాలో తెలియని వారు కాకుండా రిటైర్డ్ క్రికెటర్లు, అనుభవం ఉన్న వారు క్రికెట్ కమిటీలకు నాయకత్వం వహించాలని సూచించారు. పిటిషనర్లు తమ పిటిషన్లను ఉపసంహరించుకోవడానికి అనుమతించిన సుప్రీంకోర్టు.. బాంబే హైకోర్టులోనే ఈ కేసు తేల్చుకోవాలని సూచించింది.

**అసలు వివాదం ఇదే:**

2026 ప్రారంభంలో సుమారు 400 మంది కొత్త సభ్యులను ఎంసీఏ హడావిడిగా చేర్చుకున్నట్లు వార్తలు రావడంతో ఈ వివాదం మొదలైంది. ఎంసీఏ ఎన్నికలకు ముందు మోసపూరితంగా 400 మంది చేర్చుకున్నారని ఆరోపిస్తూ భారత మాజీ క్రికెటర్, బీజేపీ నాయకుడు కేదార్ జాదవ్ బాంబే హైకోర్టును ఆశ్రయించాడు. ఎంసీఏలో కొత్తగా చేరిన వారిలో చాలామంది ఎన్‌సిపి-ఎస్పీ ఎమ్మెల్యే రోహిత్ పవార్ దగ్గరి బంధువులు, వ్యాపార సహచరులు ఉన్నారని ఆరోపించారు. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టి బాంబే హైకోర్టు.. 2026, జనవరి 6న జరగనున్న ఎంసీఏ ఎన్నికలపై స్టే విధించింది.

# వారణాసి.. 'కుంభ' ఉద్దేశమేమిటి?









దర్శకధీరుడు రాజమౌళి తెరకెక్కిస్తున్న వారణాసి మూవీలో మాలీవుడ్ స్టార్ యాక్టర్ పృథ్వీరాజ్ సుకుమారన్ యాక్ట్ చేస్తున్న విషయం తెలిసిందే. వారణాసిలో ఆయన కుంభ రోల్ లో కనిపించనున్నారు. ఇప్పటికే పృథ్వీరాజ్ కు సంబంధించిన ఫస్ట్ లుక్ ను మేకర్స్ రిలీజ్ చేయగా.. అదిరిపోయే రెస్పాన్స్ వచ్చింది. ఆయన రోల్ పై బజ్ కూడా క్రియేట్ అయింది. అయితే వారణాసి టీమ్ తో ఓ ఇంటర్వ్యూలో పాల్గొని పృథ్వీరాజ్ సుకుమారన్ ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు. తన కెరీర్ లో కుంభ పాత్ర.. విభిన్నమైన రోల్ గా చెప్పారు. ఎవరూ అంచనా వేయలేనిదని పేర్కొన్నారు. పూర్తిగా గ్రే షేడ్స్ తో తన క్యారెక్టర్ సాగుతుందని చెప్పిన ఆయన.. సినిమాలో ఎప్పుడు ఏం చేస్తానో ప్రేక్షకులు ఊహించలేని విధంగా జక్కన్న పాత్రను డిజైన్ చేసినట్లు వెల్లడించారు. ఆ తర్వాత.. వారణాసి కాకుండా కెరీర్ లో ఎక్కువగా నేర్పిన సినిమా ఏది అని హోస్ట్ అడిగిన ప్రశ్నకు పృథ్వీరాజ్ వెంటనే.. ది గోట్ లైఫ్ మూవీ అని ఆన్సర్ ఇచ్చారు. ఆ సినిమా తనకు ఎంతో ప్రత్యేకమని చెప్పిన ఆయన.. నటుడిగా చాలా నేర్పిందని చెప్పారు. అదే పలుమార్లు రిపీట్ చేసిన పృథ్వీరాజ్.. ఆ చిత్రం ప్రస్తుతం నెట్ ఫ్లిక్స్ లో స్ట్రీమింగ్ అవుతోందని ప్రస్తావించారు. దీంతో ఒక్కసారిగా ఆ సినిమాపై నెట్టింట చర్చ మొదలైంది. నిజానికి.. పృథ్వీరాజ్ కెరీర్ లోనే ది గోట్ లైఫ్ అత్యంత ప్రతిష్టాత్మక చిత్రమని చెప్పడంలో ఎలాంటి డౌట్ అక్కర్లేదు. బెన్నీ డానియల్ (బెన్యామిన్) రాసిన గోట్ డేస్ నవల ఆధారంగా ఆ సినిమా తెరకెక్కింది. ఉత్తమ దర్శకుడిగా నేషనల్ అవార్డు అందుకున్న బ్లెస్సీ దర్శకత్వం వహించారు. అయితే సినిమా కోసం పృథ్వీరాజ్ సుకుమారన్ చాలా కష్టపడ్డారు. ఏకంగా 16 ఏళ్ల పాటు దీని కోసం శ్రమించారు. సినిమాలో నజీబ్ రోల్ లో ఒదిగిపోవడం కోసం ఏకంగా 31 కిలోల బరువు తగ్గారు. 72 గంటల పాటు భోజనం లేకుండా కేవలం మంచినీళ్లు మాత్రమే తాగి ఆయన షూట్ లో పాల్గొన్నారు. 2009లో ప్రకటించిన ఆ ప్రాజెక్ట్ 2018లో షూటింగ్ ప్రారంభమై, 2024లో థియేటర్లలో విడుదలైంది. దాదాపు 16 ఏళ్ల ప్రయాణం తర్వాత ప్రేక్షకుల ముందుకు వచ్చింది. సర్వైవల్ థ్రిల్లర్ గా రూపొందిన బాక్సాఫీస్ వద్ద ఘన విజయం సాధించి మంచి కలెక్షన్లు సాధించింది. పృథ్వీరాజ్ కష్టానికి ఫలితం దక్కిందని చెప్పాలి. అనేక మంది ఆయన యాక్టింగ్ పై ప్రశంసలు కురిపించారు. ఇప్పుడు హాలీవుడ్ మీడియా వేదికగా ది గోట్ లైఫ్ ఓటీటీలో పృథ్వీరాజ్ ఉందని చెప్పడం గమనార్హం కొంతమంది నెటిజన్లు దాన్ని ట్రోల్ చేస్తూ ప్రమోషన్ అంటున్నా.. మరికొందరు మాత్రం ఆయన కష్టానికి ఇది తగిన గుర్తింపును ప్రస్తావించారని అంటున్నారు. ఏదేమైనా కుంభ ఉద్దేశ్యం ఆయనకే తెలియాలి.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, ONGOLE MANDAL, prakasam district, Andhrapradesh-523001. and published at Dno 6-5-25, medara bazar, 16 th ward, near Oid bus stand, Bapatla editor GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/25/A2233, editorpenpower@gmail.com